ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 08, మార్చి 2026 | 16 పేజీలు

మహిళా దినోత్సవం సందర్భంగా రామలక్ష్మమ్మపై ప్రత్యేక కథనం..








# లక్ష్యం

## ప్రచారం కాదు.. సేవే

భద్రాచలం, ప్రభాతవార్త: మనిషి కష్టంలో ఉన్నాడని చెబితే ముందుగా స్పందించేది ఒక మహిళ హృదయం. జాలి, దయ, ఓదార్పు చూపించే ఆ స్వభావమే అమ్మతనం. అయితే మనుషులు తమ బాధను చెప్పుకోగలరు. కానీ మాటలేని మూగజీవాలు కష్టాల్లో పడితే ఎవరికీ చెప్పుకోలేవు. అలాంటి మూగజీవాల బాధను అర్థం చేసుకుని వాటికి ఆశ్రయం కల్పిస్తున్న ఒక మహిళ కథ ఇప్పుడు మహిళా దినోత్సవం సందర్భంగా మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. భద్రాచలం జగదీష్ కాలనీలో నివసిస్తున్న రామలక్ష్మీ అనే మహిళ గత పదేళ్లుగా మూగజీవాల కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. ఆమె భర్త టీవీ మెకానిక్ ఉదయ్ కుమార్. వీధుల్లో గాయాలతో, గజ్జితో, పురుగులు పట్టి బాధపడుతున్న కుక్కలు, పిల్లులను చూస్తే చాలు.. వాటిని ఇంటికి తీసుకువచ్చి సంరక్షణ అందించడం ఈ కుటుంబానికి అలవాటుగా మారింది. వారి ఇంటికి వెళ్తే ఒక ఆశ్రయం కనిపిస్తుంది.

- కాంపౌండ్ గోడలు దాటని సేవ ప్రచారం...
- మాటలు రానివి.. కాని మనసున్నవి
- వాటి బాధను అర్థం చేసుకున్న రామలక్ష్మమ్మ
- పదేళ్లుగా మూగజీవాల కోసం నిరంతర సేవ
- ప్రతి రోజు పది కిలోల అన్నం..
- గజ్జి, పురుగులతో వచ్చిన జంతువులకు ఇంట్లోనే చికిత్స
- పదేళ్లుగా నిశ్శబ్దంగా సాగుతున్న కరుణ
- తన కన్న బిడ్డలకంటే ఎక్కువ ప్రేమతో మూగజీవాల సంరక్షణ

2లో

జంతు ప్రేమికుడైన టీవీ మెకానిక్ ఉదయ్ కుమార్‌కు తోడుగా జీవిత భాగస్వామి..

కూచిపూడి నృత్యానికే అంకితం...

## ఈ నాట్యకళా క్రాంతి...

- కూచిపూడిలో పాతికేళ్ల ప్రస్థానం...
- ప్రయోగాత్మక నృత్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా నృత్యనిలయం...
- నాట్యం చేస్తుండగా జరిగిన ప్రమాదంతో రెండు ఆపరేషన్లు
- తిరిగి కోలుకుని నాట్య ప్రదర్శనల కొనసాగింపు
- భవిష్యత్తు తరాలకు సాంప్రదాయ కళను అందించడమే ధ్యేయం: క్రాంతి నారాయణ



8లో

దొంతికుంట శిఖంలో

## కొత్త తలనొప్పులు

- ఇరిగేషన్‌పై ఆసక్తికర న్యాయ పోరాటం
- పట్టాభూమిలో బఫర్‌జోన్ ఉంటే పరిహారం ఇవ్వాల్సిందే
- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- ఎఫ్‌టీఎల్‌లో కలిసినా అదే రిలీఫ్
- సమగ్ర సర్వే కోరనున్న లోతట్టు యజమానులు

2లో

అశ్వారావుపేట/ప్రభాతవార్త : ఏదేని సాగునీటి చెర్వులోతట్టులో బఫర్‌జోన్‌గా వర్గీకరింపబడిన ప్రదేశం.,అది పట్టాభూమి అయి ఉంటేకనుక విధిగా దాని యజమానికి నష్ట పరిహారం ఇవ్వాలని, అంటే ఇరిగేషన్ వారు ఇక్కడ ఖచ్చితంగా భూసేకరణ చేయాల్సి ఉంటుందని తెలంగాణా హైకోర్టు ఈమధ్య ఇచ్చిన తీర్పుతో., స్థానిక నీటిపారుదల శాఖకు సరికొత్త తలనొప్పులు తప్పేలా లేవు. ఇదే సూత్రాన్ని దొంతికుంట చెర్వు లోతట్టులో అమలు చేయాలని కోరుతూ కొందరు భూయజమానులు న్యాయ పోరాటానికి సిద్ధ పడుతుండటంతో., వ్యవహారం ముదురిపాకాన పడుతున్నట్లవుతున్నది.





2లో

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం పూర్తి చేయాలి
- వంద పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను ప్రత్యక్షంగా పరిశీలన

వైరా టౌన్ ప్రభాతవార్త వైరా పట్టణంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధం పనులను జిల్లా కలెక్టర్ పాల్గొని పరిశీలించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగు పరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.



# దొంతికుంట శిఖంలో కొత్త తలనొప్పులు

### ఇరిగేషన్‌పై ఆసక్తికర న్యాయ పోరాటం

### పట్టాభూమిటో బఫర్‌జోన్ ఉంటే పరిహారం ఇవ్వాల్సిందే

### తెలంగాణా హైకోర్టు సంచలన తీర్పు

### ఎఫ్‌టిఎల్ లో కలిసినా అదే రిలీఫ్

### సమగ్ర సర్వే కోరనున్న లోతట్టు యజమానులు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** ఏదేని సాగునీటి చెర్వులోతట్టులో బఫర్‌జోన్‌గా వర్గీకరింపబడిన ప్రదేశం.,అది పట్టాభూమి అయి ఉంటేకనుక విధిగా దాని యజమానికి నష్టపరిహారం ఇవ్వాలని, అంటే ఇరిగేషన్ వారు ఇక్కడ ఖచ్చితంగా భూసేకరణ చేయాల్సి ఉంటుందని తెలంగాణా హైకోర్టు ఈమధ్య ఇచ్చిన తీర్పుతో.,స్థానిక నీటిపారుదల శాఖకు సరికొత్త తలనొప్పులు తప్పేలా లేవు. ఇదే సూత్రాన్ని దొంతికుంట చెర్వు లోతట్టులో అమలు చేయాలని కోరుతూ కొందరు భూయజమానులు న్యాయపోరాటానికి సిద్ధపడుతుండటంతో., వ్యవహారం ముదురిపాకాన పడుతున్నట్లవుతున్నది.

#### అసలు నేపథ్యమేమిటి ?

దొంతికుంట చెర్వు లోతట్టులో అంటే దక్షిణ దిక్కుగా (రిజర్వాయర్‌కి అధికారికంగా కేటాయించబడిన సర్వే నెంబర్: 1349) కి ఆనుకుని సర్వే నెంబర్లు 1333, 1334 తదితరాల్లో పట్టా భూములున్నాయి. ఖాస్రాలో కూడా వీటిని "దొంతికుంట లోతట్టు పట్టానెంబర్లు" అని నమోదు చేయడం జరిగింది. కాగా చెర్వుకి ఆనుకుని లోతట్టులో ఉన్న కారణంగా 1349 సర్వే నెంబర్ అంచునుంచి 9మీటర్ల దూరం వరకూ "బఫర్" జోన్ గా ఉండాలనే నియమం కారణంగా, ఇన్నాళ్ళూ ఈ పట్టాభూముల యజమానులు వాటి గురించి పట్టించుకోవడం మానేశారు. అదెలాగూ మనది కాదులే అనే నిరాశతో దాదాపు వదిలేశారు. కానీ తాజా హైకోర్టు తీర్పుతో వీళ్ళంతా ఇరిగేషన్ మీద న్యాయపోరాటానికి సన్నాహాలు చేస్తున్నారు.

#### హైకోర్టు తీర్పులో ఏమున్నది

శ్రీసాయి హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ వర్సెస్ తెలంగాణా ప్రభుత్వం కేసులో జస్టిస్ జస్టిస్ సివి భాస్కరరెడ్డి స్థూలంగా చెప్పిన అంశమేమంటే., ఎఫ్‌టిఎల్ లేదా బఫర్ జోన్స్ ఈ రెంటిలో ఏదేని పట్టాభూమి "మెర్జ్" జరిగి ఉన్నట్టయితే.,సంబంధిత పట్టాదారు నష్టపరిహారాన్ని కోరవచ్చని.,అంతే తప్ప దాన్ని వారికి ఇతరత్రా మరే రూపంలోనూ రెగ్యులర్ చేయడానికి వీలులేదన్నారు. అంటే భూసేకరణ చేయాల్సిందేనని న్యాయమూర్తి పరోక్షంగా చెప్పినట్లే.

#### పై తీర్పు ఆధారంగా న్యాయపోరాటం

పై తీర్పు ఆధారంగా సర్వే 1333 లోని కొందరు న్యాయపోరాటానికి సిద్ధపడుతున్నారు. తమ పట్టాభూమి దొంతికుంట ఎఫ్‌టిఎల్ లో గానీ..,బఫర్‌జోన్ లో గానీ.,మెర్జ్ అయిందని, కాగా ఎంతమేర ఈ నష్టం జరిగిందో తక్షణం సమగ్ర సర్వే జరిపిస్తేనే తప్ప ఖచ్చితమైన విస్తీర్ణం తేలదని, కాబట్టి ఇదే విషయాన్ని కోర్టులో విజ్ఞప్తి చేయనున్నట్లు స్థానిక ప్రముఖులు కోటగిరి రామమోహన్‌రావు ప్రభాతవార్తకు చెప్పారు. అంతదాకా తాజా అభివృద్ధి పనులంటూ రూ.కోట్లు ఖర్చుచేసేస్తే.,తమ ప్రయోజనాలు దెబ్బ తింటాయని, సరిహద్దు పట్టాభూమి విస్తీర్ణ వివరాలు తేలకుండా ఇరిగేషన్ వారు ముందుకు వెళ్ళకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నా మన్నారు. తాము సమగ్ర సర్వే కోరుతూ 2017లోనే ఇరిగేషన్ వారికి విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతదాకా స్పందన లేదని, ఎవరినడిగి బౌండ్రీలు ఫిక్స్‌చేశారో., అసలు హద్దుల ఫిక్సేషన్ జరిగిందో లేదో కూడా తెలియకుండా ట్రెంచ్‌కట్ చేయడం సరికాదని, వీటన్నింటిపైనా న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని కోటగిరి వివరించారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం పూర్తి చేయాలి

### వంద పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను ప్రత్యక్షంగా పరిశీలన

**వైరా టౌన్ మార్చి 7 (ప్రభాతవార్త)** వైరా పట్టణంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధం పనులను జిల్లా కలెక్టర్ పాల్గొని పరిశీలించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం వైరా, పట్టణంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజులకార్యాచరణప్రణాళికలో భాగంగా వైరా మండలం కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డా. కాపా చంద్రకళ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల, ఆంగన్‌వాడీ కేంద్రాలు, వార్డులలో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రెయినేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం కు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ వైరా పట్టణ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో మునిసిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సమనం ఎంతో పని చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు పట్టణ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తామని తెలిపారు.అనంతరం వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే,పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ కల్లా అందుబాటులో తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని అన్నారు.. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన అంశాలను ఈకార్యక్రమంలో పూర్తయ్యే విధంగా తగిన చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వెల్పుల విజేత, తహసీల్దార్లు సురేష్, అరుణ, ఎంపిడివోలు సక్రునాయక్, వైరా మున్సిపల్ కమీషనర్ గురులింగం,వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ,వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,14 20 వార్డు కౌన్సిలర్లు ధీరావత్ వెంకటేశ్వర్లు, ఉంద్రు వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,ఉంద్రు శ్యామ్ బాబు పమ్మి అశోక్ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రచారం కాదు.. సేవే లక్ష్యం

### కాంపౌండ్ గోడలు దాటని సేవ ప్రచారం...

### మాటలు రానివి.. కాని మనసున్నవి

### వాటి బాధను అర్థం చేసుకున్న రామలక్ష్మమ్మ

### పదేళ్లుగా మూగజీవాల కోసం నిరంతర సేవ

### ప్రతి రోజు పది కిలోల అన్నం..

### గజ్జి, పురుగులతో వచ్చిన జంతువులకు ఇంట్లోనే చికిత్స

### జంతు ప్రేమికుడైన టీవీ మెకానిక్ ఉదయ్ కుమార్‌కు తోడుగా

### జీవిత భాగస్వామి.. పదేళ్లుగా నిశ్శబ్దంగా సాగుతున్న కరుణ

### తన కన్న బిడ్డలకంటే ఎక్కువ ప్రేమతో మూగజీవాల సంరక్షణ

### మహిళా దినోత్సవం సందర్భంగా రామలక్ష్మిపై ప్రత్యేక కథనం..

**భద్రాచలం, ప్రభాతవార్త:** మనిషి కష్టంలో ఉన్నాడని చెబితే ముందుగా స్పందించేది ఒక మహిళ హృదయం. జాలి, దయ, ఓదార్పు చూపించే ఆ స్వభావమే అమ్మతనం. అయితే మనుషులు తమ బాధను చెప్పుకోగలరు. కానీ మాటలేని మూగజీవాలు కష్టాల్లో పడితే ఎవరికీ చెప్పుకోలేవు. అలాంటి మూగజీవాల బాధను అర్థం చేసుకుని వాటికి ఆశ్రయం కల్పిస్తున్న ఒక మహిళ కథ ఇప్పుడు మహిళా దినోత్సవం సందర్భంగా మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. భద్రాచలం జగదీష్ కాలనీలో నివసిస్తున్న రామలక్ష్మి అనే మహిళ గత పదేళ్లుగా మూగజీవాల కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. ఆమె భర్త టీవీ మెకానిక్ ఉదయ్ కుమార్. వీధుల్లో గాయాలతో, గజ్జితో, పురుగులు పట్టి బాధపడుతున్న కుక్కలు, పిల్లులను చూస్తే చాలు.. వాటిని ఇంటికి తీసుకువచ్చి సంరక్షణ అందించడం ఈ కుటుంబానికి అలవాటుగా మారింది. వారి ఇంటికి వెళ్తే ఒక ఆశ్రయం కనిపిస్తుంది. కాళ్లు లేని కుక్కలు, కళ్లుచూడని జంతువులు, గాయాలతో బాధపడుతున్నవి.. ఇలా పదుల సంఖ్యలో కుక్కలు, పిల్లులు అక్కడ ఆశ్రయం పొందుతున్నాయి. వాటిని కడిగి శుభ్రం చేయడం, గాయాలకు మందులు వేయడం, ఆహారం పెట్టడం ఇవన్నీ రామలక్ష్మి రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. ప్రతి రోజు ఇంట్లోనే సుమారు పది కిలోల అన్నం వండి, అందులో పెరుగు కలిపి వీధి కుక్కలు, పిల్లులకు ఆహారం పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో కోతులు, పక్షులు కూడా ఆ ఇంటి ఆహారాన్ని ఆశ్రయిస్తాయి. ఈ సేవ ఒకరోజు లేదా ఒక కార్యక్రమం కాదు. గత పదేళ్లుగా నిరంతరంగా కొన సాగుతున్న మానవత్వపు ప్రయాణం. **ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే** – ఇంతటి సేవ చేస్తున్నా రామలక్ష్మి పేరు ఇప్పటివరకు ఆ ఇంటి కాంపౌండ్ గోడలను దాటి బయట ప్రపంచానికి పెద్దగా తెలియలేదు. కొద్దిపాటి సేవలు చేసి పెద్ద ప్రచారం చేసుకునే ఈ కాలంలో, పదేళ్లుగా నిశ్శబ్దంగా మూగజీవాలకు సేవ చేస్తూ ఆత్మసంతృప్తి పొందుతున్న ఆమె నిజమైన మానవత్వానికి ప్రతిరూపం. తన కన్న బిడ్డల కంటే ఎక్కువ ప్రేమతో ఉదయం తెల్లవారుజామున ప్రారంభమయ్యే ఈ సేవా కార్యక్రమం రాత్రి పడుకునే వరకు కొనసాగుతుంది. మూగజీవాలు ఆరోగ్యంగా తిరుగుతుంటే ఆమెకు కలిగే ఆనందం అమూల్యం. మహిళా దినోత్సవం సందర్భంగా రామలక్ష్మి – ఉదయ్ కుమార్ దంపతుల సేవా దృక్పథం మానవత్వానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది. మాటలేని జీవాల బాధను అర్థం చేసుకుని వాటికి ఆశ్రయం ఇచ్చే ఈ దంపతులను సమాజం ఎంతగా కొనియాడినా తక్కువే.













# యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ ముసుగులో నిరుపేదల నుంచి 3 కోట్ల రూపాయలు వసూళ్ళు చేసిన ముఠా

**నకిలీ పట్టాలు, అక్రమ కేటాయింపులుగా గుర్తించిన భూదాన్ యజ్ఞ బోర్డు స్టాండర్డ్ కౌన్సిల్**

**వెలుగుమట్ల భూ వివాదంకు సంబంధించి ఇప్పటికి 19 కేసులు నమోదు.**

**తొమ్మిది మంది అరెస్ట్**

**భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంది**

**అడిషనల్ డీసీపీ ప్రసాదరావు.**

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారంతో వెలుగుమట్ల నిరుపేద బాధితుల నుంచి 3 కోట్ల రూపాయలు వసూళ్ళు చేసిమోసం చేశారని అడిషనల్ డీసీపీ లా !! ఆర్డర్ ప్రసాదరావు తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డులెర్నేడ్ స్టాండింగ్ కౌన్సిల్ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులుగా వెలుగు చూశాయని తెలిపారు. ఇప్పటికే 19 కేసుల్లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఆయా కేసుల్లోని నిందితులంతా ఒక గ్యాంగ్ గా ఏర్పడి తాము ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారం చేసుకొని అమాయక ప్రజలను ప్రేరేపించి, వారికి ఆశపెట్టి, భూదాన్ భూముల్లో ఇంటి స్థలాలు ఏర్పాటు చేస్తామని నిరుపేద భాదితుల ఒక్కొ క్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు వసూళ్లు చేశారని చెప్పారు. నిందితులు చర్యలవల్ల అనేక మంది పేదలు నిలువునా మోసపోయారని, భూదాన్ కాలనీ సభ్యుల నుంచి వసూల్ చేసిన డబ్బును వారి స్వప్రయోజనాలకు వాడుకుని, ప్రశ్నించిన వారికి భూదాన్ పట్టాలు, హైకోర్టు ఆర్డర్స్ ఉన్నాయని నమ్మబలికారని ఆయన పేర్కొన్నారు. ఈ ముఠా సభ్యులపై గతంలో సుమారు15 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు క్షేత్రస్థాయిలో కొనసాగుతోందని, ఎవరైనా బాధితులు మోస పోయినట్లయితే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని , బాధితుల నుంచి దోచుకున్న డబ్బును నిందితుల నుండి రికవరీ చేసి తిరిగి భాదితులకు అప్పగిస్తామని అన్నారు. భూదాన్ భూముల్లో అర్హులైన నిరుపేదలకు స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం ఖానాపూర్ హవేలీ పోలీస్ స్టేషన్ తో పాటు సత్తుపల్లి, కొణిజర్ల పోలీస్ స్టేషన్ కూడా కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.అరెస్ట్ అయిన నిందుతులు1) కొప్పెర వెంకన్న 42 సం,, నామవరం(వి), మోతె(ఎం),!!!!!!! సూర్యాపే2)కొట్టే బసు, 39 సం,, వెలుగుమట్ల ఖమ్మం. ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామం 3) సంపంగి వెంకటాచలం 43 సం,, గోపాలపురం!!ఖానపురం4) బల్లి శ్రీనివాసరావు, 45సం, వినోభా నవోదయ కాలనీ బుర్దా రాఘవపురం ఏన్కూరు మండలం!! 5)తాళ్లూరి కృష్ణ 50 సం,, కవిరాజునగర్, వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం.6)ముదిగ !! బుడిగె రాములు వెలుగుమట్ల ఖమ్మం అర్బన్ 7)మంకిడి లింగరాజు !! ఇంకిడి లింగ రాజు 66సం,, లచ్చగూడెం (), ఏన్కూరు మండలం, ప్రస్తుతం వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం.8)రాచకొండ నరసింహా చారి !! చారి సహకారనగర్, భూదాన్ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం9)దండా లింగయ్య 50సం,,బోసు బొమ్మ సెంటర్ ఖమ్మం

## పోలీసులకు చిక్కిన బైక్ దొంగ

**18 బైకుల చోరీ వెలుగులోకి, 6 వాహనాల స్వాధీనం..**

**వివరాలు వెల్లడించిన డిఎస్పి సతీష్ కుమార్**

*పాల్వంచ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:*

పాల్వంచ రూరల్ పోలీసులు శనివారం ఉదయం జరిపిన తనిఖీల్లో ఒక అంతర జిల్లా బైక్ దొంగ పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా పాల్వంచ రురల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డిఎస్పి సతీష్ కుమార్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో పాల్వంచ రూరల్ ఎస్.ఐ తన సిబ్బందితో కలిసి సోములగూడెం క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో భద్రాచలం వైపు నుండి పాల్వంచ వైపు బైక్‌పై వస్తున్న ఒక వ్యక్తి పోలీసులను చూసి భయపడి వెనక్కి తిరిగి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. పోలీసుల విచారణలో అతను అంతర్ జిల్లా దొంగ అని తెలవడంతో విచారణ జరిపిన పోలీసులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, సుబ్బంపేట గ్రామానికి చెందిన సొంతపురి రమేష్ (39) అని తెలిసింది. అతను కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.అతను ప్రయాణిస్తున్న గ్లామర్ బైక్ (టీఎస్ 04 ఈజే 2901) కు సంబంధించిన పత్రాలు అడగ్గా, తన వద్ద లేవని సమాధానమిచ్చాడు. విచారణను వేగవంతం చేయగా, సదరు బైక్‌ను కొన్ని రోజుల క్రితం కేశవాపురంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వద్ద దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు విలాసాలకు (మద్యం, కోడి పందాలు, పేకాట) అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించడం కోసం బైకులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. గత ఆరు నెలలుగా జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు ప్రాంతాల్లో సుమారు 18 బైకులను దొంగిలించినట్లు నిందితుడు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి మొత్తం 6 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన బైకులు ఎక్కడ దొంగిలించాడనే వివరాలను కూడా నిందితుడు పోలీసులకు తెలియజేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్లు విలేకరుల వెల్లడించారు.



## నెలాఖరు నాటికి ఇందిరమ్మ గృహాలు పూర్తి చేయాలి...

*కలెక్టర్ కొణిజర్ల మార్చి 07 ప్రభాత వార్త :*

పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టి, మొదటి విడతగా ఇల్లు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులందరూ ఈ మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని, అధికారులు చొరవ తీసుకొని లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల పరిధిలో గల చిన్నగోపతి గ్రామంలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గృహాల నిర్మాణ పనులను స్థానిక జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం నాడు తనిఖీ చేసినారు. అనంతరం త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారురాలు కోయిన్ని లక్షీ ్మ రాధిక భార్యాభర్తలను అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో నేటి వరకు పెండింగ్ ఉన్న ఇండ్ల నిర్మాణాలను ఈ నెల చివరి వరకు తప్పనిసరిగా పూర్తి చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్ల నిర్మాణానికి అనుమతి పొందికూడా, వాటిని ఎటువంటి పురోగతి లేకుండా కట్టకుండా ఉంచినట్లయితే అట్టి వారి గృహాల మంజూరు ను క్యాన్సిల్ చేసి వేరే వారికి అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, డిఈ శ్రీరామ్ రెడ్డి , ఎంపీడీవో వర్ష, ఎమ్మార్వో అరుణ, ఎంపీఓ ఉపేంద్రయ్య , ఏఈ ఉమామహేశ్వర గారు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, స్థానిక సర్పంచ్ నాగేశ్వరావు , ఆర్ఐ , పంచాయతీ కార్యదర్శి రేఖ, జిపిఓలు , గ్రామం పెద్దలు ఉన్నారు.








## బాలికల పట్ల ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తన పోక్సో కేసు నమోదు

**ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిన డిఇఓ**

*ఖమ్మం మార్చి 7:*

ఖమ్మంలోని కాజీపుర పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుని పై పోక్సో కేసు నమోదు చేసి సస్పెన్షన్ చేసిన ఘటన శనివారం ఖమ్మంలో చోటు చేసుకుంది.జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు.. ఖమ్మంలోని కాజీపుర జిహెచ్ఎస్ పాఠశాలలో బాలికల పట్ల (ఎస్ ఏ హిందీ) ఉపాధ్యాయుడు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించడం పై ఖమ్మం1 టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 79/2026, యూ/సెక్షన్ 75, బి ఎం ఎస్ , సెక్షన్ 7 (ఆర్) 8 పోక్సో చట్టంలో కేసు నమోదు చేశారు. ఉపాధ్యాయుడు ప్రవర్తన తీరుపై విచారణ చేపట్టి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురి అరెస్ట్

**అరెస్ట్ చేసిన కొత్తగూడెం 1టౌన్ పోలీసులు వివరాలను వెల్లడించిన వన్ టౌన్ సీఐ కరుణాకర్**

*కొత్తగూడెం క్రైమ్, మార్చి 7 ప్రభాతవార్త:*

కొత్తగూడెం నెహ్రూ బస్తి రైలు పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన నరేష్ కోరి (40) సంవత్సరాలు అను వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. రైలు పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం వద్ద స్నేహితుడితో కలిసి మాట్లాడుతున్న నరేష్ పై నాతరి శ్రీనాథ్,లోకేష్,శివ సంజయ్, వసుకుల ఉదయ్, నాతరి రాజేశ్వరరావు అలియాస్ ఐలయ్య లు దాడి చేశారు. రోకలి బండతో నరేష్ తలపై గట్టిగా కొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. తలకు పలుచోట్ల గాయాలు కావడంతో స్పృహ కోల్పోయి ప్రాణా పాయ



స్థితికి చేరుకున్నాడు. వైద్యం నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి నరేష్ ను తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న నరేష్ పరిస్థితి విషమంగా ఉంది. నెహ్రూ బస్తీ ఏరియాలో నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్ని ఐలయ్య కొన్ని నెలల క్రితం ఆక్రమించాడు. అతని వద్ద నిర్మల 4 లక్షల రూపాయలు అప్పుగా తీసుకుంది. ఆమెకు అనారోగ్యం కారణంగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లడంతో అప్పు డబ్బులు ఇవ్వక పోవడంతో గత 18 నెలల నుండి ఆ ఇంట్లో ఐలయ్య కుటుంబంతో ఉంటున్నాడు. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పినా, ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెట్టాడు.ఈ విషయంలో నిర్మలకు నరేష్ సపోర్ట్ చేశాడని కక్ష పెంచుకొని ఉద్దేశపూర్వకంగా నరేష్ పై దాడి చేసిన పైన పేర్కొన్న ఐదుగురు నిందితులను శనివారం 1టౌన్ పోలీసులు అరెస్టు చేసి, వారిపై హత్యా యత్నం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందని కొత్తగూడెం 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.

## చికిత్స పొందుతూ గాయపడినవ్యక్తి మృతి..

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన గుంజి వెంకన్న వయస్సు 25, చికిత్స పొందుతూ శనివారం మరణించినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం శుక్రవారం జీళ్లచెరువు గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మండిపోకు చెందిన ఆర్టీసీ బస్సు టీజీ 29 టీ 5637 ద్విచక్ర వాహనంపై వస్తున్న వెంకన్నను ఢీకొనగా ఖమ్మం నగరం అర్బన్ మండలం, బల్లేపల్లి నివాసి గుంజి వెంకన్న తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే 108 సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. ఈ ఘటనపై గుంజి వెంకన్న భార్య త్రివేణి ఫిర్యాదు మేరకు తన భర్త మరణానికి అజాగ్రత్తగా బస్సు అతివేగంగా నడిపి కారణమైన బస్సు డ్రైవర్ మాదాసు రామక్రుష్ణపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# సేంద్రీయ పద్ధతుల్లో తయారు చేసే ఉత్పత్తులను గిరిమార్ట్‌లో విక్రయిస్తాం

**- గిరిమార్ట్ పనులను పరిశీలించిన ఐటీడీఏ పీవో**

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలంలో త్వరలో ఏర్పాటు కానున్న





భద్రగిరిమార్ట్ పనులను భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో రాల్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో నివసించే స్థానిక గిరిజనులు సేంద్రియ పద్ధతుల్లో తయారు చేసే పలు ఉత్పత్తులను ఈ మార్ట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురా నున్నామని అన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో ఎటువంటి కల్తీ లేని నాణ్యతగా ఉండే పచ్చళ్ళు, జూట్ బ్యాగులు, మిల్లెట్ లడ్డూలు, బిస్కెట్లు వంటి గిరిజన మహిళల స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులతో పాటు గ్రీన్ గ్రామ్, రెడ్ గ్రామ్, నువ్వులు, కందిపప్పు, పెసరపప్పు, మక్కలు, మినుములు వంటి సేంద్రియ ధాన్యాలు కూడా విక్రయించబడనున్నాయని అన్నారు. అలాగే ప్రజల దైనందిన అవసరాలకు అవసరమైన సాధారణ కిరాణా సరుకులు కూడా ఈ మార్ట్ లో అందుబాటులో ఉండనున్నాయని, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మరియు స్థానిక ప్రజలకు నాణ్యమైన స్థానిక ఉత్పత్తులు ఒకే చోట లభించేలా ఈ మార్ట్ ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. అదేవిధంగా గిరిమార్ట్ అభివృద్ధికి తగిన సూచనలు, సలహాలు అందజేయాలని పీవో రాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు గిరిమార్ట్ టాగ్‌లైన్, లోగో డిజైన్‌ను ఏపీవోజీ.బీసీఎం అనే జీమెయిల్‌కు, లేదా 7780810977 కు వాట్సప్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

**- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడం అభినందనీయం**

**- పట్టణ ఎస్ఐ గంజి స్వప్న**

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో, పురుషుడితో సమానంగా బాధ్యతలు స్వీకరిస్తున్నారని, ఇది ఎంతో అభినందనీయమని పట్టణ ఎస్ఐ గంజి స్వప్న తెలిపారు. శనివారం స్థానిక స్మార్ట్ కిట్టి పార్టీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు మహిళలు సమానంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగి తమ హక్కులను తెలుసుకుని వాటిని సాధించుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వాట్సాప్‌లో వచ్చే తెలియని లింకులు, సందేశాలు లేదా ఫైళ్లు ఓపెన్ చేయకూడదని హెచ్చరించారు. అలాంటి సందేశాల ద్వారా మోసాలు జరిగే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిట్టి పార్టీ సభ్యులు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు మహిళలను సన్మానించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

**- సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న**

**- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా వార్డు సభ్యులకు మహిళా పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్నలు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ముందు రోజు శనివారం బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆరుగురు మహిళ వార్డు సభ్యులను ఆరుగురు పంచాయతీ సిబ్బందిని తమ ఆడబిడ్డలుగా భావించి నూతన వస్త్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరు. ఒక పురుషుని విజయం వెనుక స్త్రీ ఎప్పుడు ఉంటుంది అలాగే స్త్రీ విజయం వెనుక పురుషుడు ఉంటాడు అనేది వాస్తవమని అన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలలోనూ మహిళలు పురుషులతో సమానంగా పోటీపడి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉంటున్నారని గుర్తు చేశారు అలాగే



రాజకీయంలోనూ మహిళలకు ప్రత్యేకంగా రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించిందని ఆ రిజర్వేషన్ల ఆధారంగా మహిళలు రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. ఇంటి పనులు చక్కదిద్దుకుంటూనే సమాజం పట్ల అవగాహన కలిగిన స్త్రీ మూర్తులు అందరి మహిళలకు ప్రత్యేకంగా మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ప్రభాకర్, వార్డు సభ్యులు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్పలుగా పేరుకుపోయిన మట్టిని తొలగించండి

**- రామాలయ పరిసరాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు**



**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని రామాలయం పరిసరాల్లో పేరుకుపోయిన మట్టి కుప్పలను తక్షణమే తొలగించాలని భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. శనివారం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, ఇతర నాయకులు రామాలయం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రామాలయం విస్తా కాంప్లెక్స్ పక్కన షాప్స్‌ని అభివృద్ధిలో భాగంగా తొలగించిన భవన శిధిలాలను తొలగించాలని అన్నారు. జాప్యం లేకుండా తక్షణమే పనులు ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్ కావూరి గోపి ,ఉడత రమేష్, అకోజు సునీల్, మన్మధరావు ,బాబి, రావూరి కిరణ్ పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపనలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

**- మావోయిస్టుల పేరుతో నాపై వస్తున్న లేఖలపై సమగ్ర విచారణ జరపాలి**

**- ఫిర్యాదు చేసిన పిసిసి సభ్యుడు నల్లపు దుర్గా ప్రసాద్**

**చర్ల మార్చి 7,( ప్రభాతవార్త ):**

మావోయిస్టుల పేరుతో నాపై వస్తున్న అసంబద్ధమైన ఆరోపనలను నేను ఖండిస్తున్నానని నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని కొందరు చేస్తున్నారని అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులను పార్టీ నాయకులను కార్యకర్తలను కుటుంబ సభ్యులను బయభాంత్రులకు గురిచేస్తు నన్ను రాజకీయంగా దెబ్బతీసే విధంగా చేస్తున్నారు. మావోయిస్టు సెంట్రల్ ఏరియా కమిటి సభ్యుడు దినేష్ మరియు గతంలో విప్లవ పేరుతో వచ్చిన



లేఖల్లో నా గురించి ప్రస్తావించారని నాకు మావోయిస్టులతో ఎటువంటి సంభందం లేదని అన్నారు. నాపై వచ్చిన ఆరోపన గురించి లోతైన విచారణ చేసి తగు వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు. ఫిర్యాదు ప్రతిని మీడియాకు విడుదల చేసారు.

## భద్రాద్రి రామయ్యకు బంగారు మధుపర్క పాత్ర అందజేత

**- రూ.14 లక్షలు విలువ చేసే పాత్ర అందజేసిన అమెరికా వాస్తవ్యులు**

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంకు అమెరికాకు చెందిన అజరాపు శేషగిరిరావు సరోజిని దంపతులు బంగారు మధుపర్క పాత్రను విరాళంగా శనివారం



దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావుకు అందజేశారు. 80 గ్రాముల బంగారంతో తయారు చేయించిన మధుపర్క పాత్ర విలువ రూ.14 లక్షలు ఉంటుంది. దీనిని ప్రతి నిత్యం జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణంలో ఉపయోగించాలని శేషగిరిరావు దంపతులు కోరారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించండి

**- శ్రామికమహిళా జిల్లా కనవ్వినర్ జి.పద్మ**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభ దుమ్ముగూడెం అంగన్వాడి నాయకులు రత్నావళి అధ్యక్షతన శనివారం ములకపాడు గ్రామంలో జరిగింది ఈ సందర్భంగా సిఐటియు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి పద్మ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకీ వచ్చిన దగ్గరనుంచి మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు లింగ వివక్ష విపరీతంగా పెరిగాయని ఆమె దుయ్యబట్టారు ఈ దాడులను శ్రామిక మహిళలందరూ ప్రతిఘటించాలని అన్నారు మహిళలపై అత్యాచారాలు హత్యలు జరిగినప్పుడు కారణమైన బాధ్యులను శిక్షి ంచకుండా దోషులకు సహకరించే విధంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు లింగ వివక్ష కులం మతాల వలన వివక్షత గురయ్యేది మహిళలేనని అన్నారు కుల దురంకార హత్యలు మత దూరంకర హత్యలు విపరీతంగా పెరుగుతున్నాయని వీటికి బలి అయ్యేది మహిళలేనని అన్నారు వీటిని నిరోధించాల్సినటువంటి పాలకులు చోద్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు ఇప్పటికైనా మహిళలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను వివక్షతను అరికట్టాలని మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఉన్న చట్టాలను ఉంచకుండా వాటిని రద్దు చేస్తూ నైట్ షిఫ్ట్ లలో మహిళలు పనిచేయాలని నిర్ణయం చేసింది కేంద్ర బీజేపీ ప్రభుత్వం అని అన్నారు నైట్ షిఫ్ట్ లో పనిచేసే వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించాలో చట్టంలో లేకపోవడం దుర్మార్గమని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పని ప్రదేశాల్లో మెరుగైనటువంటి సౌకర్యాలు మహిళా కార్మికులకు కల్పించాలన్నారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ కార్మికులను రైతులను వ్యవసాయ కూలీలను పేద ప్రజలను నష్టం చేసేవిందగా లేబర్ కోడ్ లు విత్తన చట్టం విద్యుత్ బిల్లు విబిజీ రాంజీ విధానాలను తీసుకొచ్చిందని పేదలను మరింత పేదలుగా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు ఈ విధానాలను శ్రామిక మహిళలందరూ ఐక్యంగా వ్యతిరేకించాలని అన్నారు శ్రామికమహిళలుగా అన్ని రంగల్లలో ముందు ఉన్నపటికీ ఇంకా మహిళపై వివక్ష ఉందని మహిళలుగా స్వతహాగా నిర్ణయాలు చేసిన్నాడే మహిళా సాధికారకత సాధ్యమని అన్నారు అదిశగా మహిళా దినోత్సవ స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఈ విధానాలకు వ్యతిరేకంగ అంతర్జాతీయ శ్రామిక మహిళలు అందరూ ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో విజయ ఆదిలక్ష్మి  ్మ చెల్లెమ్మ లక్ష్మీ అలివేలు కమల విజయలక్ష్మి  ్మ మణి అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహించవద్దు

### పెద్ద పంచాయతీలలో అదనపు కూలీలు ఏర్పాటు చేయాలి

### ఎంపీడీవో శ్రీనివాసరావు

కారేపల్లి మార్చి 7 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనుల నిర్వహణలో నిరక్ష ్యం వహించవద్దని పెద్ద పంచాయతీలు అయితే పది రోజుల కాలంలో అదనపు కూలీలను ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులు నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పోలంపల్లి గ్రామపంచాయతీలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి పనులను శనివారం పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా పోలంపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ,పర్యవేక్షణలో



నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో వీధుల పరిశుభ్రతతో పాటు డ్రైనేజీ లో పూడిక పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన కూడలిలో గ్రామం ముందు చివరి వీధులలో చెత్తాచెదారాలుతొలగించాలన్నారు..పంచాయతీలలో ఇంటి పన్నుల బకాయిలు పూర్తిగా వసూలు చేయాలన్నారు. మొండి బకాయిలు ఉంటే జప్తులు చేయాలని సూచించారు. కార్యదర్శులు తప్పనిసరిగా ఆయా పంచాయతీలకు ఉదయం ఏడు గంటలకు రావాల్సి ఉంటుందన్నారు. పది రోజులు ఆయా పంచాయతీలలో కూలీలను ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామ సభలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సి న అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో రోజువారి నిర్వహించే కార్యక్రమాల్లో నిరక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ వార్డు సభ్యులు అంగన్వాడీ ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు గా డాక్టర్ కాపా మురళి కృష్ణ

వైరా టౌన్ మార్చి 7 (ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా వైరా పట్టణానికి చెందిన డాక్టర్ కాపా మురళి కృష్ణ కు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గా నియమించిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డికి, నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలురేణుకాచౌదరి,పార్లమెంట్సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్, మట్టా రాగమయి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా పాటు పడతానని,కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్ రాయి లు పాల్గొన్నారు.



## పంచాయితీలలో ఉపాధి పనులు వేగవంతం చేయాలి

### డి ఆర్ డి ఏ పి డి శ్రీరామ్

కారేపల్లి మార్చి 7 ప్రభాతవార్త

సింగరేణి మండలం లో ఉపాధి హామీ పనులలో జిల్లాలోని వెనుకబడి ఉందని త్వరితగతిన నూరు శాతం పనులు పూర్తయ్యేలా చూడాలని డి ఆర్ డి ఏ పి డి శ్రీరామ్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శి ఈజీఎస్ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్





ఆదేశాల మేరకు సందర్శనకు వచ్చినట్లు తెలిపారు. మండలానికి నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వర్క్ డిమాండ్ ఉంటే పంచాయతీలలో పనులు ఉన్న ఉపాధి హామీ కూలీలు రాకపోతే సమీప పంచాయతీలో కూలీలతో పనులు చేయించుకోవచ్చు అన్నారు. రవాణా ఖర్చులు గ్రామపంచాయతీ భరిస్తుందని వివరించారు ఉపాధి హామీ పాత చట్టం ముగుస్తున్న కారణంగా పెండింగ్ పనులన్నీ మార్చి నెలాఖరు వరకు పూర్తిచేయాలని ఆదేశించారు. పనులు జరిగే ప్రాంతాల్లో ఎండ వేడిమి అధికమవుతున్న తరుణంలో టెంటు మంచినీటి సౌకర్యం వైద్య సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాలకు సంబంధించి ప్రోగ్రెస్ ఉండేలా చూడాలన్నారు. నిర్మాణాలు చేపట్టని పంచాయతీ కార్యాలయాలు ఉంటే తక్షణమే పనుల చేపట్టాలన్నారు.గ్రామపంచాయతీలలో మే 27వ తేదీ లోపు వివో ఏల బిల్డింగు నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయాలన్నారు. పనుల పురోగతిపై ఈనెల 9వ తేదీన సింగరేణి మండలానికి సంబంధించి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి శ్రీదేవి ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏపీవో కోటేశ్వరరావు ఏపీ ఎంపీ వెంకటేశ్వరరావు పి ఆర్ ఏ ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల్లో అక్రమంగా డబ్బులు వసూళ్లు చేసిన 6గురిపై కేసునమోదు..

**సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త:** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల్లో దురాక్రమణకు పాల్పడి భాదితుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి భూములను కేటాయించి మోసం చేసిన ఎన్కూర్ గ్రామానికి చెందిన పొనెబోయిన బేబీ, పోలెబోయిన ముత్తయ్య, కల్తి రామచంద్రయ్య, పడిగ యెర్రయ్య, షేక్ అక్తర్, కుంజా కృష్ణ పై కేసు నమోదు చేసినట్లు సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీ హరి శనివారం పత్రికలకు తెలిపారు.వెలుగుమట్లలోని సర్వే నెం.147,148,149 వద్ద ప్రభుత్వ భూమిని ప్లాట్గా ఇచ్చి, ఫోన్ ద్వారా రూ.45000/ మొత్తాన్ని తీసుకొని మోసం చేశారని సత్తుపల్లి మండలం, కిస్టారం గ్రామానికి చెందిన గుడిమల్ల స్పందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మా సంస్థ ద్వారా భూమి కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం పట్టా ఇచ్చేలా చేస్తామని, జిల్లా కలెక్టర్ ద్వారా మీ పేర్లపై ప్లాట్ను మీకుఅందజేస్తామని, ప్రతి ఫ్లాట్ 100 గజాలు ఉంటుందని, వాటిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇస్తున్నామని, ప్లాట్లు లేని వారికి అలాంటి భూమి ప్లాట్లు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కమిటీలో నేను కూడా సభ్యురాలిని మీకు అలాంటి ప్లాట్ కావాలంటే, మీరు కొంత డబ్బు చెల్లించాలని మోసపూరిత మాటలను నమ్మి రూ. 45000/ ఫోన్ పే చేసినట్లు తెలిపారు.

## ఈనెల 9వ తేదీ నుంచి ఉపాధి హామీ సోషల్ ఆడిట్

### - 16వ తేదీన మండల స్థాయి గ్రామసభ

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 7:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులపై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు ఆడిట్ బృందం సమాయత్తమైంది. ఈనెల 9 తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆయా గ్రామాల పరిధిలో క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ నిర్వహణ అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభను నిర్వహించి సభలో నివేదికను ప్రజలకు చదివి వినిపించనున్నారు. సోషల్ ఆడిట్ గ్రామసభల నిర్వహణ కోసం సామాజిక తనిఖీ బృందం ఇప్పటికే ప్రణాళికను రూపొందించారు. ఈనెల 9వ తేదీన వెంగన్నపాలెం, 10వ తేదీన పడమట నర్సాపురం, గుండెపుడి, మాచినేనిపేట తండా, 11వ తేదీన గాంధీనగర్, అన్నారుపాడు, పాపకొల్లు, మాచినేనిపేట, వినోబానగర్, కాకర్ల, బేతాళపాడు, కొమ్ముగూడెం, 13వ తేదీన సూరారం, సాయిరాంతండా 14వ తేదీన శంభునిగూడెం, గుండ్లరేవు, కొత్తూరు నల్లబండబోడు, చింతలతండా, జూలూరుపాడు,, అనంతారం, బోజ్యాతండా, గురవాగుతండా, కరివారిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులు, నిధుల వినియోగం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన, రికార్డుల తనిఖీ చేసిన బృందం సంబంధిత నివేదికను గ్రామ సభల్లో ప్రజలకు వివరించనున్నారు. అనంతరం 16వ తేదీన మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి సోషల్ ఆడిట్ గ్రామసభలో ఆడిట్ నివేదికను వివరించనున్నారు. ఈ గ్రామ సభకు జిల్లా స్థాయి అధికారులు కూడా హాజరుకానున్నారు.

## అనంతారం గ్రామ పంచాయతీలో ఘనంగా మహిళా దినోత్సవం

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 7:



మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సర్పంచ్ కొర్సా రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలకమండలి మహిళలు, పంచాయతీ పరిధిలో విద్య, వైద్యం, అటవీ వంటి పలు శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజి, శంకర్, మహిళా ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శైలజ, జీపీఓ నాగమణి డీఆర్ఓ నాజూర్ బీ, ఏఎన్ఎం సావిత్రి, టెక్నికల్ అసిస్టెంట్ జోధాబాయి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి, వార్డు సభ్యులు సరస్వతి, అమల, వివో అధ్యక్షురాలు శిరీష, ఆశా కార్యకర్త ఝాన్సీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి....



సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త:

మండల పరిధిలో ని సదాశివుని పాలెం వద్దజరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు వివరాలు ప్రకారం సదాశివపాలెం గ్రామ సమీపంలో శివాలయం వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ను ద్విచక్ర వాహనంతో వెళుతున్న సిద్ధారం గ్రామానికి చెందిన గంధం మనోజ్ ( 18) గద్దల కార్తీక్ (20) ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్ని పరామర్శించడం మాజీ ఎమ్మెల్యే...రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకుల మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రి మార్చిలో ఉండగా వారిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి వారి కుటుంబీకులను పరామర్శించారు. యువకుల అకాల మరణం చాలా దురదృష్టకరమని పేర్కొంటూ మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సంస్థ అభివృద్ధికి సమన్వయంతో పనిచేద్దాం

**- ప్రమాద రహిత సింగరేణిని తీర్చిదిద్దుదాం...**

**- లక్ష్య సాధనకు అందరు కలిసికట్టుగా కృషి చేద్దాం...**

**- వీకేసీఎం లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించిన సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి**

కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:





సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు, కార్మికులు సమన్వయంతో పని చేయాలని కార్మిక సంఘ నాయకులు కూడా సహకరించాలని, గనులలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, కార్మికులు సురక్షి తంగా పని చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు నూతన సీఎండీ కి పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు స్వాగతం పలికారు. వీకే కోల్ మైన్స్ లో మొదటిసారిగా ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేసే లారీకి పచ్చ జెండా ఊపి చైర్మన్ బొగ్గు రవాణాలను ప్రారంభించడం జరిగింది. అనంతరం వికే సిఎం వ్యూ పాయింట్ నుండి వీకే కోల్ మైన్స్ యొక్క భౌగోళిక స్థితిని, వికే సిఎం యొక్క ఉత్పత్తి ఉత్పాదకత పనితీరు, భద్రతా చర్యలు, ఉత్పత్తి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గనుల ప్రాంతాలను పరిశీలిస్తూ కార్మికుల పనితీరును, భద్రతా ప్రమాణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గనుల ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. ఉత్పత్తి పెంపు, ఖర్చుల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్మిక సంక్షేమం సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, కార్మికుల ఆరోగ్యం, విద్య, నివాస సదుపాయాల మెరుగుదలకు సింగరేణి యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంత అభివృద్ధికి సంస్థ పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. అనంతరం పద్మావతి భూగర్భ గనిని సందర్శించి గని యందు బొగ్గు ఉత్పత్తికి వినియోగించే కంటిన్యూస్ మైనర్ ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ లోనికి దిగి మ్యాన్ రైడింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్ కంటిన్యూస్ మైనర్ పని స్థలాలలో సంబంధిత అధికారులతో వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్య నారాయణ , కొప్పుల వెంకటేశ్వర్లు , ఎం. తిరుమలరావు రావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఏఐటియూసి సెంట్రల్ సెక్రెటరీ వి.వెంకట్, కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అలాగే కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణరాజు, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, ఏజెంట్ పద్మావతి గని రామ్ భరోస్ మహతో, వికేసిఎం మేనేజర్ రామచంద్ర మురళి, పద్మావతి ఖని మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ అలాగే కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## కార్మిక సమస్యలపై సీఎండీకి వినతిపత్రం అందజేత...

రుద్రంపూర్, మార్చి 7 ప్రభాతవార్త:



ఇటీవల సింగరేణి కంపెనీ సిఎండీ గా భాద్యతలు స్వీకరించిన జ్యోతి బుద్ధ ప్రకాష్ కొత్తగూడెం ఏరియా వీకే కోల్ మైన్స్, పీవీకే 5 గనుల విజిటింగ్ కు వచ్చిన సందర్బంగా కేజీఎం ఏరియా కార్మిక సమస్యలపై ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. జనరల్ అసిస్టెంట్ సర్ఫస్ ఖాళీలను అండర్ గ్రౌండ్ కార్మికుల తో భర్తీ చేయాలని, వీకే కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులు తోనే తియ్యాలని, గౌతంఖని ఓపెన్ కాస్ట్ మూసివేసిన తరువాత, సత్తుపల్లికి, ఇతర ఏరియాలకు డిప్యుటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే వీకే కోల్ మైన్ లో నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపు కుమార స్వామి, విప్లవ రెడ్డి ,పోశం శ్రీనివాస్, భేముడు ,జల్లి కిరణ్, చిలక రాజయ్య, సంగరావు,ఎం బాలు, జి. నవీన్, వి. రాహుల్, నగమొహన్ ,రవి నాయక్, గొగిల శ్రీనివాస్ , రాజేంద్ర ప్రసాద్ , దుర్గ సింగ్ ,లక్ష ్మణ సింగ్, రాఫీక్ , రాజేష్ , బొక్క శ్రీనివాస్ , మోహినుద్దిన్ ,సాగర్, ఈశ్వర్ , సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుక విజయవంతం చేయండి

**- నేడు అధికారిక సేవాలాల్ జయంతి ముగింపు వేడుక**

పాల్వంచ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఆదివారం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వేడుకకు హాజరుకావాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ లకు నాయకులూ ఆహ్వానం పలికారు. వారితో పాటు డిప్యూటీ మేయర్ లలిత కుమారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీర బాబు పసుపులేటి,డి ఎం హెచ్ ఓ తుకారాం రాథోడ్, డిసిహెచ్ గుగులోతు రవిబాబు, ఎస్ కే సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, ఐటీడీఏ ఏపీవో గన్యా నాయక్,డాక్టర్ వీరు నాయక్, కార్పొరేషన్ కమిషనర్, అర్డీఓ, డాక్టర్లులను ఈ కార్యక్రమంకు హాజరు కావాలని ఉత్సవ కన్వీనర్ రమేష్ రాథోడ్. శ్రీనివాస్ నాయక్,వీరు నాయక్, ఖన్షిరాం ధారవత్, రమేష్ నాయక్, ప్రసాద్ నాయక్, దినేష్. శంకర్ సాధు, భద్రు నాయక్ గుగులోత్ సేవాలాల్ సేన,నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ కుశ నాయక్ ధర్మసోత్ ఉపేందర్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షుడు బానోత్ భరత్ నాయక్ బాబు రావు,బానోత్ అనిల్ నాయక్, లాలు ఇస్లావత్, రాజా నునవత్,సీతారాం నాయక్. పూర్ణ నాయక్. ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

## నేడు జిల్లాలో హెచ్పీవీ వ్యాక్సినేషన్

**- జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాలలో ఏర్పాటు**

**- డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 7 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని 8 కేంద్రాలలో ప్రారంభించనున్నామని డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్ తెలిపారు. కొత్తగూడెం జనరల్ హాస్పిటల్, పాల్వంచ హాస్పిటల్, ఇల్లందు హాస్పిటల్, అశ్వారావుపేట హాస్పిటల్, బూర్గంపహాడ్ హాస్పిటల్, మణుగూరు హాస్పిటల్, భద్రాచలం హాస్పిటల్, చర్ల హాస్పిటల్ లో ఈ కార్యక్రమం మొత్తం మూడు నెలల పాటు నిర్వహించబడుతుందన్నారు. మొదటి విడతగా టీవీవీపి/ డిఎంఈ పరిధిలోని ఆసుపత్రుల్లో ఒక నెలపాటు నిర్వహిస్తామని, తదుపరి రెండు నెలలు 24 గంటలు పనిచేసే జిల్లా ఆసుపత్రుల పరిధిలోని ఆసుపత్రుల్లో నిర్వహించబడుతుందని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమం జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో కొనసాగించబడుతుందని, 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలు అర్హులని, తల్లిదండ్రుల అనుమతి పత్రం తప్పనిసరి అని, ఎటువంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వ్యాక్సిన్ ఇవ్వబడదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,393 మంది బాలికలను గుర్తించామని, కొత్తగూడెం జనరల్ హాస్పిటల్లో ఎమ్మెల్యే కూనం నేని సాంబాశివరావు, కొత్తగూడెం పట్టణ మేయర్ గణేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారన్నారు. పాల్వంచ హాస్పిటల్లో జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ అంకిత్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు.

## మతసామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక రంజాన్ ఉపవాస దీక్షలు

**- పాత పాల్వంచ మక్కా మజీద్లో కొత్వాల దంపతుల ఇఫ్తార్**

పాల్వంచ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:



మతసామరస్యానికి, స్నేహభావానికి ప్రతీకగా రంజాన్ మాస ఉపవాస దీక్షలు దోహదపడుతున్నాయని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని మక్కా మజీద్ లో కొత్వాల తోపాటు ఆయన సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. అన్నీ మతాల సారాంశం ఒక్కటేనని, సమాజంలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ యాకుబ్, జలీల్, ఖుర్షిద్, సయ్యద్ కరీముల్లా, రెహమాన్, నజీర్, వజీర్, ఖాజా మొయినుద్దీన్ ఈసుబ్,షాబీర్ అహ్మద్, కొట్టు కరీం, వనమా సత్యనారాయణ ( చిన్న బాబు ), చిన్న పండు, బూసి శ్రీను, తిరుమల రావు, బొందిలి బాలాజీ,యాటా నాని, బండారి తేజ యాదా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీని కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, పరస్పర సహకారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ కూడా పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ వితరణ...

**- పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, జామెంట్రీ కిట్ పంపిణీ**

కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:




కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ లో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, జామెట్రీ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ పరీక్షా ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఫ్రెండ్స్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఫౌండేషన్ సభ్యులు లక్ష ్మణ్ , శ్రీను , సిద్ధు , సత్యసాయి , సన్నీ , చరణ్ పాల్గొన్నారు. విద్యార్థులు ఈ సహాయానికి ఆనందం వ్యక్తం చేశారు.

# అలాంటి వారు ఉండడం అభినందనీయం

**- ఎంపిడీఓ రమాదేవి**

**- చొప్పకట్లపాలెంలో ప్రగతి ప్రణాళిక పనుల సందర్శన**

**బోనకల్, ప్రభాతవార్త :** చొప్పకట్లపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం



చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను శనివారం ఎంపిడీఓ రమాదేవి పర్యవేక్షి ంచారు. రెండు రోజులుగా గ్రామంలో జరుగుతున్న పనులను సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, కార్యదర్శి మొగిలి శివశంకర్ లతో పాటు అంగన్వాడీ టీచర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో ఆట వస్తువులు ఉండడాన్ని గమనించిన ఎంపిడీఓ ఎవరైనా దాతలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉప సర్పంచ్ పల్లా కొండలరావు మాట్లాడుతూ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగులు ఏడునూతల రామ్ కోటేశ్వరరావు, సరోజిని దంపతులు, రిటైర్డ్ హెచ్.ఎం దివంగత ఏడునూతల బుచ్చి రామారావులు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు స్థలాలు ఇవ్వడమే గాక స్కూల్ కి ఆట వస్తువులు, బల్లలు, భోజనం ప్లేట్లు, టి.వీ బహుకరించినట్లు వివరించారు. ఈరోజుల్లో ఇలాంటి గొప్ప వ్యక్తులు ఉండడం అభినందనీయం అని ఎంపిడిఓ రమాదేవి వ్యాఖ్యానించారు. స్కూల్ గేట్ వద్ద నీరు నిలువ ఉండడం, స్కూల్ బిల్డింగ్ పక్కన ఆటంకంగా



ఉన్న చెట్లు, పాడుబడి ప్రమాదకరంగా తయారైన బావి సమస్యలు పరిష్కరించేందుకు తగిన సూచనలు చేశారు. ఎవరికీ ఉపయోగం లేకపోతే పాడుబడ్డ బావిని వెంటనే పూడ్చడం లేదా ప్రమాదం జరగకుండా చుట్టూ గోడ నిర్మాణం విషయం పరిశీలించాలని పాలకవర్గంకు సూచించారు. అంగన్వాడీ రెండవ సెంటర్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకున్నందున ఎటువంటి ప్రమాదం జరగకుండా తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో రెండు గదులు ఖాళీగా ఉన్నాయని హెచ్ ఎం ప్రసాద్ తెలుపగా తక్షణమే స్పందించిన ఎంపీడీవో అంగన్వాడీ సెంటర్ ను ప్రాథమిక పాఠశాలలో నడిపే అవకాశం పరిశీలించాలని సిపిడిఓను కోరారు. పేరెంట్స్ తో మాట్లాడి అందరికీ అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎస్ సి కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి రోజూ ఏమేమి మెనూ పెడుతున్నారు? ఏమేమి చెబుతున్నారు? వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట ప్రొక్లెయిన్, అదనపు కూలీలను ఏర్పాటు చేసుకుని పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని కోరారు. మొదటి రోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం వివరాలను కార్యదర్శి మొగిలి శివశంకర్ పాలకవర్గం వివిధ శాఖల అధికారులు సిబ్బంది కి సమాచారం అందించారు. వార్డు సభ్యులకు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు అందడం లేదని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, తొమ్మిదో వార్డు సభ్యులు దారగాని నారాయణ తెలిపారు. ఇకపై అన్ని శాఖలకు సంబంధించిన సమాచారం ఒక రోజు ముందుగానే సమాచారం అందేలా చూస్తామని కార్యదర్శి హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**బోనకల్, ప్రభాతవార్త :** భాగం సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు శనివారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. మండల పరిధిలోని గోవిందాపురం (ఏ)గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ తమ సేవా ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆ ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ ముదిగొండ మండలంలోని గంధసిరి, పమ్మి పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి కి లోనవ్వకుండా క్రమశిక్షణతో చదవాలన్నారు. ఉన్నత లక్ష్యాల నేర్పరచుకొని



ఆశయ సాధన వైపు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగం సేవ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం పమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ఉపయోగపడే విధంగా భాగం సేవ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్స్ మరియు పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాయాలని, అవసరమైన సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. ప్రసాద్, పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచ్ వడ్డే మాధవరావు పాల్గొన్నారు. అలాగే భాగం సేవ ఎన్ఆర్ఐ ఫౌండేషన్



చైర్మన్ రాధాకృష్ణమూర్తి, సభ్యులు రాంబాబు, నరసింహారావు, గోపి శేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు అవసరమైన పరీక్షా సామగ్రిని అందించిన ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**- ప్రగతి పథంలో మొండి కుంట గ్రామపంచాయతీ**

**సర్పంచ్ మర్రి సంధ్య**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 07 :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం మొండి కుంట గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ కార్యాలయాలైన గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. కార్యాలయాల ఆవరణలో వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, గ్రామంలోని అంతర్గత రహదారుల వెంబడి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ ఈ 99 రోజుల కార్యక్రమంలో ప్రతిరోజు వేరువేరు కార్యక్రమాలు ఉంటాయని ఔత్సాహికులైన గ్రామ యువత స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని గ్రామపంచాయతీ అభివృద్ధి లో పాలుపంచుకోవాలని, మొండి కుంట గ్రామ పంచాయతీ ని ప్రగతి పథంలో



అగ్రగామిగా నిలుపుటకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలని సర్పంచ్ కోరారు. అనంతరం మొండికుంట గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో ఆరోగ్య లక్షి ్మ కమిటీ సమావేశం లోముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్ వాడి టీచర్ హంసవేణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లోపిల్లల వెయిట్ చూసి, అనంతరం పిల్లలకు చిక్కిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ శివారెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ హంసవేణి, ఆశా వర్కర్ కృష్ణవేణి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




# ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తి కిలారు రామకోటేశ్వరరావు మృతి..

**- కంచి పీఠానికి యావదాస్తి దానం చేసిన రామకోటేశ్వరరావు..**

**- సుమారు రూ. 14 కోట్ల రూపాయలు దానం..**

**- గ్రామ పేదలకు, విద్యకు అనేక రూపాలలో దానం**

**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్షీ ్మపురం గ్రామానికి



చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రముఖ ఆధ్యాత్మిక వ్యక్తి కిలారు రామకోటేశ్వరరావు (86) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతునికి భార్య సైదమ్మ ఉన్నారు. కిలారు రామకోటేశ్వరరావు చిన్ననాటి నుంచే దేశభక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. పియుసి చదువు పూర్తిచేసిన అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది. బోనకల్ మండల పరిధిలోని లక్షీ ్మపురం గోవిందపురం ఎల్, తల్లాడ, కొండ కోడిమ, కొత్త వెంకటగిరి తదితర పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం లక్షీ ్మపురం గ్రామంలోని నివాసము ఉంటున్నారు. రామకోటేశ్వరరావు ప్రధానంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. లక్షీ ్మపురం గ్రామంలో తన సొంత ఖర్చులతో పాఠశాలకు స్థలం ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ గ్రంథాలయ నిర్మాణాలకు కూడా తన సొంత స్థలం ఇచ్చారు. గ్రామంలో కోదండ రామాలయం కట్టించారు. పురాతన శివాలయం పునః నిర్మాణం చేశారు. అక్కడ శ్రీ హనుమంతుని వేద గాయత్రి ఆలయాలను నిర్మించి గ్రామానికి అప్పగించారు. విద్యకు, ఆధ్యాత్మితకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. గ్రామంలో పేదలకు ఎవరికైనా సహాయం చేయవలసి వస్తే ముందుండేవారు. తన వద్దకు వచ్చిన పేదవారికి సహాయం చేసుకుంటూ వచ్చారు. తనకు గ్రామంలో 14 ఎకరాల వ్యవసాయ భూమి రెండు నివాస గృహాలు ఒక ఫంక్షన్ హాల్ ఉన్నాయి. తన తదనంతరం తన యావదాస్తిని కంచి మఠానికి దానం చేయాలని తన వీలునామాలు రాశారు. అందుకు భార్య సైదమ్మ కూడా అంగీకారం తెలిపింది. ఆయన కోరిక, వీలునామా ప్రకారం 14 ఎకరాల వ్యవసాయ భూమి రెండు నివాస గృహాలు ఒక ఫంక్షన్ హాల్ కంచి మఠానికి దానం చేశారు. ఈ కార్యక్రమాన్ని కిలారి రామకోటేశ్వరావు బావమరిది నన్నక శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కిలారు వెంకటేశ్వరరావు తమ బుజస్కందాలపై వేసుకొని ఆయన కోరిక, వీలునామా ప్రకారం కంచి మతానికి తన యావదాస్తిని చట్ట ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని దస్త్రాలను కంచి మతానికి అప్పగించారు. మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, లక్షీ ్మపురం మాజీ ఎంపీటీసీ కిలారు వెంకటేశ్వరరావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గుడ్డూరి వెంకట నరసయ్య, మాజీ ఎంపీటీసీ పత్తి రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకుడు బెజవాడ మల్లికార్జునరావు చింతకాని కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, చింతకాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంట్యాల పుల్లయ్య వివిధ గ్రామాల చెందిన పరుగులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామస్తులందరూ కలిసి రామ కోటేశ్వరరావు గ్రామంలో అంతిమ యాత్ర నిర్వహించారు. అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం
- సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ లు అక్కడ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్ రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వికె కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులుతోనే తియ్యాలి

**రుద్రంపూర్, మార్చి 7 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే కోల్ మైన్ లో శనివారం ఉదయం సంస్థ (సి అండ్ ఎండీ)బుద్ద ప్రకాష్ జ్యోతి, చేతులమీదుగా బొగ్గు రవాణాను ప్రారంభించడానికి వచ్చిన వారిని గుర్తింపు సంఘం ఎఐటియుసి, బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు, కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ ఆధ్వర్యంలో చైర్మన్ కి వీకే కోల్ మైన్ లో పలు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ... గౌతంఖని ఒపెన్ కాస్ట్ మూసివేసిన తరువాత జెవిఆర్ ఒసికి డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వీకే కోల్ మైన్ లో నియమించాలని, అదేవిధంగా కోల్ క్రషర్స్ మరియు బొగ్గు రవాణా అన్నీ కూడా సింగరేణి సిబ్బంది తోనే నడిపించి కొత్తగూడెం ఏరియా మనుగడను కాపాడాలని కోరారు,అదేవిధంగా వీకే కోల్ మైన్ నందు సరిపాడ సిబ్బంది లేక సరైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేక ఇబ్బంది పడుతున్నారని వాటిపై కూడా దృష్టిసారించి వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్ మైన్ ప్రైవేటీకరణ చేసినట్లయితే కొత్తగూడెం లో సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గిపోతే కొత్తగూడెం ఏరియాలో ప్రజానీకం, వ్యాపారవర్గం కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా మనుగడ లేకుండా పోతుంది ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితిలో డిప్యుటేషన్ మీద వెళ్ళిన కార్మికులను తిరిగి వీకే కోల్ మైన్ లో నియమించి వీకే కోల్ మైన్ ను సింగరేణి కార్మికులు తోనే నడిపించి,కొత్తగూడెం ఏరియా మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, పిట్ కార్యదర్శులు ఏం ఆర్ కే ప్రసాద్,మధు కృష్ణ,కమల్,సౌజన్య,నాయకులు హీరాలల్, మెంగన్ రవి,బండారి మల్లయ్య,తాతీదారులు పాల్గొన్నారు.



# మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో మహిళా దినోత్సవం...

**కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** మానవ మనుగడకు మూలాధారం, సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీలను, సమస్థానంతో గౌరవించాలని, మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,.ఒక స్త్రీ తల్లిగా జన్మను. ఇస్తుంది. తన సుఖసంతోషాలు త్యాగం చేసి కుటుంబ బాగోగులు చూస్తుంది. చెల్లిగా ప్రేమను పంచి, భార్యగా ఇంటి బాగోగులు చూస్తూ, కూతురిగా ఆనందాలు పంచే స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణింగలనని నేడు స్త్రీలు నిరూపిస్తున్నారు. భారతీయ సంస్కృతి లో స్త్రీలకు అత్యుత్తమ స్థానం ప్రసాదించబడింది అని అన్నారు. నేటి ఆధునిక యుగంలో కూడా ఇంకా స్త్రీలు వివక్షకు గురవుతున్నారు అంటే ఇది చాలా దురదృష్టకరమైన విషయం. విద్యార్థులు చిన్ననాటి నుంచే స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హింది, ఆంగ్లం లో మహిళల ఔన్నత్యాన్ని చాటి చెపుతూ చేసిన ప్రసంగాలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ ప్రసన్న, సరస్వతి, నుసరత్, జేపీషా, విజయలక్ష్మి, శిరీషా, నీల, సల్మా, నాజీయ సుల్తానా, సుహాన, ఖాజా తదితరులు పాల్గొన్నారు.









చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సమస్యలపై సింగరేణి సీఎండీకి వినతి పత్రం



**కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని వీకే కోల్ మైన్ లో శనివారం బొగ్గు రవాణాను ప్రారంభించారు. అనంతరం వీకే కోల్ మైన్ కు సంబంధించిన సమస్యలపై వి.కే.సి.ఎం యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించి కొన్ని విభాగాల్లో ఉద్యోగులు అధికంగా ఉన్నారని పేర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో బొగ్గు తవ్వకాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా, సింగరేణి ఉద్యోగులతోనే బొగ్గు తీయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి, ఐఎఫ్టీయూ ఫిట్ సెక్రటరీ కాపు కృష్ణ, విప్లవ రెడ్డి, కాగితపు విజయ్ కుమార్, హిరాలాల్ తదితర యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# రేపు పాల్వంచలో అథ్లెటిక్స్ ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన పాల్వంచ, శ్రీనివాస్ కాలనీ, స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే. మహీధర్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 15వ తేదీన హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు 9వ తేదీ ఉదయం 8 గంటలకు పాల్వంచ, శ్రీనివాస్ కాలనీ గ్రౌండ్లో జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ వద్ద రిపోర్ట్ చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు: 9963659598 ను సంప్రదించవచ్చు.

# కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరికి ఘన సన్మానం



**కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ సేవలో విశేషంగా సేవలందిస్తున్న కొల్లి ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొల్లి కల్పనా చౌదరి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి, మహిళల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో కొల్లి ఫౌండేషన్ చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీర బాబు, కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెలినా తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న కొల్లి ఫౌండేషన్ కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# రవన్న పదో వర్ధంతి సభను జయప్రదం చేయండి

**- రవన్న ఆశయ సాధనకై పోరాడుదాం**

**- రవన్న వర్ధతి సభ పోస్టర్ ఆవిష్కరణ**

**ఖమ్మం అర్బన్, మార్చి 7(ప్రభాతవార్త):**



సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)10వ, వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ శనివారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య,సివై పుల్లయ్య లు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న ప్రజా పందా బాటను నమ్మి ఆచరించాడు అతివాదా మితవాద పెడదోరనులను వ్యతిరేకించాడు ప్రతి కమ్యూనిస్టు ప్రజలతో మరింత సన్నిహితంగా అభిమాన నాయకులుగా ఎదగాలని కోరుకున్నాడు తన ప్రత్యేక కృషి ద్వారా ఎందరినో కార్యకర్తలను నాయకులను సానుభూతిపరులను తయారు చేశాడు నిత్య కృషివలుడు జీవితాన్ని విప్లవానికి సార్థకంగా మల్చుకున్నాడు. కమ్యూనిస్టులు మారుతున్న సమాజానికి అనుగుణంగా సిద్ధాంతాన్ని మార్చుకోవాల్సిన కర్తవ్యాన్ని బోధించాడు పార్టీకి దాదాపు 20 ఏళ్లకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతూ ఏజెన్సీ మైదానా ఉద్యమాన్ని సమన్వయం చేస్తూనే, నిజామాబాద్ వరంగల్ ఖమ్మం ఉభయగోదావరి జిల్లాలో భూమిలేని పేదలను కూడగట్టి పోడు భూముల పోరాటాన్ని నడిపిన మహనీయుడనీ వారు అన్నారు. కార్యకర్తలను ఉద్యమాన్ని రక్షి ంచే కృషిలో అలుపు లేకుండా వెనక ముందు చూడకుండా నిలిచాడనీ కొనియాడారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా రెండు దశాబ్దలకు పైగా పనిచేశాడు. 2016 మార్చి 9వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చనిపోయారు చనిపోయేనాటికి రవన్న వయసు సరిగ్గా 68 సంవత్సరాలు కామ్రేడ్ రవన్న ఏ ఆశయ సాధన కోసం తన జీవితాన్ని విప్లవానికి అర్పించాడు తాను ఆశించిన సోషలిస్టు సమాజ స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది, తన ఆశయ సాధన కోసం సాధించాల్సిన కర్తవ్యం మిగిలే ఉంది. దానిని పరిపుష్టి చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారుఈసందర్భంగా గుర్తు చేశారు. కామ్రేడ్ రవన్న పదవ వర్ధంతి సభను 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, పార్టీ జిల్లా నాయకులు. ఆవుల అశోక్ సిహెచ్ శిరోమణి ఝాన్సీ కే శ్రీను శోభ తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 7, ప్రభాతవార్త:**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హార్వెస్ట్ పాఠశాల క్రీడామైదానంలో ప్రీమహిళాదినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి పాల్గొని కేక్ కటచేసి, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీల నడుమ వేడకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ.. ఎంతో అభివృద్ధిని సాధించాయనుకొంటున్న దేశాలు కూడా మహిళల విషయంలో వెనుకబాటు తనం ప్రదర్శించడం అభివృద్ధిని అడ్డుకోవడమే. వస్త్రధారణలోనైతేనేమి, ఇంటి వాతావరణంలో మగపిల్లలతో సమానంగా పెంపకం విషయంలోనైతేనేమి, కట్టుబాటు విషయంలోనైతేనేమి




వివక్ష కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషాధిక్య పక్షపాత ధోరణులు కొనసాగినంతకాలం మహిళలను వెనకడుగు వేయించడమే అవుతుందని, పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానమే అనే భావాన్ని గట్టిగా వినిపించడానికి చేసే కృషిలో భాగమే ఈ ప్రత్యేకమైన వేడుకలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో "గ్రావిటీ" ఔషధాలు

**- ప్రపంచస్థాయి నమ్మకాన్ని చూరగొంటున్న గ్రావిటీ ఫార్మా**

**- ఏడాదికి 1000 కోట్ల టాబ్లెట్లు తయారీ, నిపుణుల బృందంతో ముందంజ**

**ఖమ్మం వైద్య విభాగం, మార్చి 7(ప్రభాతవార్త):**

అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో నాణ్యమైన ఔషధాలను తయారు చేస్తున్న గ్రావిటీ ఫార్మా సంస్థ అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించుకుంటోంది. 2014లో హైదరాబాద్ పాషి మైలారంలో తయారై అమెరికాలో వ్యాపారం ప్రారంభమైన ఈ సంస్థ ప్రపంచ ఫార్మా రంగంలో ప్రముఖ స్థానాన్ని దక్కించుకుంటూ ముందుకు సాగుతోంది. అమెరికాలోని ప్రముఖ ఔషధ తయారీ సంస్థలలో టాప్ సంస్థల సరసన నిలుస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలకు అనుగుణంగా ఇండియాలో తయారయ్యే ఈ గ్రావిటీ ఔషధాలు అమెరికాలోని ప్రముఖ ఫార్మసీ చైన్‌లైన వాల్‌గ్రీన్స్, వాల్‌మార్ట్, సీవీఎస్ వంటి స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎఫ్‌డిఏ ఆడిట్‌లో సంస్థ ఎలాంటి లోపాలు లేకుండా ఉత్తీర్ణత సాధించడం ద్వారా తన నాణ్యతా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది. ఇండియాలో 2025 జనవరిలో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన ఈ సంస్థ ఇప్పటికే లక్షకు పైగా డాక్టర్ల విశ్వాసాన్ని పొందింది. గ్రావిటీ ఫార్మా తొలి వార్షికోత్సవ వేడుకలు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. సుమారు నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆధునిక తయారీ కేంద్రంలో సంవత్సరానికి సుమారు 1000 కోట్ల టాబ్లెట్లు తయారవుతున్నాయి. సంస్థలో 300 మంది పీహెచ్‌డీ నిపుణులు, 500 మంది ఎం.ఫార్మసీ ప్రొఫెషనల్స్‌తో కూడిన ప్రత్యేక బృందం పనిచేస్తోంది. ఆధునిక పరిశోధన, నాణ్యతా ప్రమాణాలతో సంస్థ ఔషధ రంగంలో ముందంజలో నిలుస్తోంది.కార్డియాక్ హెల్త్, డయాబెటిస్ నియంత్రణ, సెంట్రల్ నర్వస్ సిస్టమ్ ఆరోగ్యం, సాధారణ ఆరోగ్యం వంటి విభాగాల్లో గ్రావిటీ పలు ఔషధాలను అందిస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో నిపుణుల బృందం పనిచేస్తూ సంస్థను అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ధీరజ్ గోరుకంటి నాయకత్వంలో సీఓఓ తిలక్, ఇండియా బిజినెస్ జీఎంలు నరేష్, వినోద్, కృష్ణ కిశోర్, న్యూరో విభాగం జీఎం నరేందర్ సహకారంతో సంస్థ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం న్యూరో సొసైటీ జనరల్ సెక్రటరీ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కె. జగదీష్ బాబు, అధ్యక్షులు డాక్టర్ పి. అసాధారన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి.వి. మురళి తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పీవీ టీకా

**ఖమ్మం వైద్య విభాగం, మార్చి7 (ప్రభాతవార్త):**



మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో హెచ్.పీ.వీ. టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి జి హెచ్ ) లో హెచ్‌పీవీ టీకా కార్యక్రమంను ఉదయం 9.00 గంటలకు ఆరోగ్య మహిళా విభాగంలో గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న 11,460 మంది బాలికలు ఈ కార్యక్రమానికి అర్హులని ఆయన వెల్లడించారు. ఈ వయస్సు గల బాలికలకు ఇవ్వబడే ఒకే మోతాదు హెచ్.పీ.వీ. టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. హెచ్.పీ.వీ. టీకా ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఈ టీకా సురక్షితమైనది, ప్రభావవంతమైనది మరియు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించబడుతోంది. బాలికలు టీకా తీసుకునే ముందు తిఫిన్ లేదా భోజనం చేసి తమ తల్లిదండ్రులతో కలిసి రావాలని సూచించారు. టీకా తీసుకున్న బాలికల ఎడమ చేతి చూపుడు వేళ్లపై గుర్తు పెట్టి, వారికి ప్రత్యేక ధృవపత్రం కూడా అందజేయబడుతుంది. వయస్సు నిర్ధారణ కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు. ప్రస్తుతం ఈ టీకా కార్యక్రమం జిల్లాలోని వైరా, మధిర, నేలకొండపల్లి, తిరుమలయపాలెం, కల్లూరు, సత్తుపల్లి మరియు పెనుబల్లి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో అమలు చేయబడుతుంది. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని టీకా తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున కోరారు.

## నేడు మహిళా సదస్సు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఖమ్మం లోని పెన్షనర్స్ భవన్లో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ మరియు ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనిత ప్రముఖ గైనకాలజిస్ట్ శ్రీమతి ఆర్ శోభా దేవి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీమతి సుగుణ రాజేంద్రన్ రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు తదితరులు హాజరవుతారని సదస్సు అనంతరం సీనియర్ మహిళా పెన్షనర్స్ను అభినందించనున్నట్లు వారి ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 07:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం అనందపురం గ్రామపంచాయతీ లోని భూతం నాగ భద్రయ్య పొలం నుండి బిజీ కొత్తూరు స్టేజి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు వరకు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 8 లక్షలు నిధుల తో మంజూరైన రోడ్డు పనులను సర్పంచ్ ముర్రం సమ్మయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య,ఉప సర్పంచ్ దేవన బోయిన మహేష్,వార్డ్ నంబర్లు సిద్ధి ఏసు, కంగాల వీర స్వామి,పెద్ది బోయిన సౌందర్య,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు మేడుదుల నవీన్,



సోడేసత్యనారాయణ, మ ముర్రం అన్నపూర్ణ,ముర్రం కుమారి, ముర్రం కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ నిధులతో పబ్బం గడుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులెక్కడ..?**

**- గత సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**



అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 07:

కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం జనాభా ప్రాతిపదికన 2 విడతాల్లో విడుదల చేసిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని,కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం మాజీ సర్పంచ్ లు పంచాయతీ లలో గతంలో చేసిన అభివృద్ధి పనులకు చెల్లించాల్సిన డబ్బును,కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ఆ డబ్బులను దారి మళ్లించారని,రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ లకు నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో ఖర్చు పెడుతున్నారని,గతంలో సర్పంచులు అప్పులు చేసి మరీ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని,వారికి ఈ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా వారిపై శీతకన్ను వేసిందని విమర్శించారు.ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా నేటికి కూడా పంచాయితీ లకు నిధులు కేటాయించకుండా, కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వకుండా,కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను తో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు కడుతున్న పన్నులు తో మరియు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం కాలం గడుపుతుందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ లకు నిధులు మంజూరు చేయాలని,మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని,పంచాయతీ లో పనిచేసే కార్మికులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని,లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష బాధ్యతతో సంబంధిత అధికార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సూదిరెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,చుంచు రామ్మూర్తి,మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ,కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు,గుంపేనా శ్రీను,శివారపు డాక్టర్ బాబు,కత్రాజు కొండల్,తాటి వెంకటేశ్వర్లు,కొండా బాబురావు కలవా శాంసన్,మేకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలి

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 07:




మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విక్షి త్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దొడ్డి భద్రయ్య పాల్గొని మాట్లాడారు.యువతకు జాతీయ స్థాయి చర్చలలో పాల్గొనే అవకాశం కల్పిస్తూ, విక్షి త్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన ఆలోచనలు, దృక్పథాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడం, పౌర బాధ్యతలను అర్థం చేసుకోవడం,దేశ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించబడుతుందని అన్నారు. యూత్ పార్లమెంట్ వేదికలో విద్యార్థులు వివిధ జాతీయ సమస్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచి ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఇతివృత్తం 50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు". ఈ అంశంపై విద్యార్థులు చర్చలు జరిపి, అత్యవసర పరిస్థితి కాలం నుండి భారత ప్రజాస్వామ్యం నేర్చుకున్న పాఠాలను విశ్లేషించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపరచడానికి యువత పాత్ర ఎంత ముఖ్యమో ఈ చర్చల ద్వారా తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్సెస్ ఇంచార్జ్ డాక్టర్ రమేష్ బాబు, వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ పొక్కిలి భాస్కరరావు, వార్డు సభ్యులు మానస, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాలియా, అధ్యాపకులు వీణ , డాక్టర్ అశోక్ శివ కుమార్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, సతీష్, శ్రీకళ, నవీన్, స్నేహ, సువర్ణ అధ్యాపకేతర సిబ్బంది తలక్ ఆరా, కవిరాజ్, పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిముట్లు పంపిణీ

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 07;

వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి మడకం మూలమ్మ అధ్యక్షతన నిర్వహించబడిన గ్రామపంచాయతీ సాధారణ గ్రామసభ నందు పలు అభివృద్ధి కార్యక్రమాలపై మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక(99 రోజుల యాక్షన్ ప్లాన్ ) గురించి చర్చించారు.అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రస్తుతం పనికి వచ్చే ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ చేశారు.కూలీలు పనికి రాని యెడల వారికి ఇచ్చిన పనిముట్లను తిరిగి గ్రామపంచాయతీ కార్యాలయం నందు అప్పగించాలని,అవి వేరొకరికి ఉపయోగ పడేలా చూస్తామని గ్రామ



పంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ రసూల్ భీ,కార్యదర్శి కోడి నరేందర్ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సముదాయాలు శుభ్రంగా ఉండాలి

**- సర్పంచ్ బూరెడ్డి స్వాతి**

అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి 07;

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఎం.పీ.యు.పి.ఎస్. రామచంద్రాపురం నందు పంచాయతీ సర్పంచ్ బూరెడ్డి స్వాతి ఆధ్వర్యంలో పాఠశాలలోని చెత్తాచెదారం శుభ్రం చేసి పంచాయతీ ట్రాక్టర్లో నింపి డంపింగ్ షెడ్ కు తరలించారు.పాఠశాల తరగతి గదులు, పాఠశాల ఆవరణలు, వాష్ రూమ్లు, వంట గదులను, హ్యాండ్ వాష్ స్టేషన్లను శుభ్రం చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సముదాయాలు,పాఠశాల పరిసర ప్రాంతాలను ఎప్పుడూ శుభ్రంగా



ఉంచుకోవాలని,పరిశుభ్రత క్రమశిక్షణ అనే అంశాలు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇప్పటినుండే అలవాటు చేసినట్లయితే భవిష్యత్తు లో మంచి ప్రయోజకులు అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది,వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు వ్యాక్సిన్ పై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 07:



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని స్కూల్లో విద్యార్థులు, స్కూల్ కు వెళ్లని 14 సం నిండిన, 15 సంలోపు ఆడ పిల్లలందరికీ హెచ్ పీ వీ వ్యాక్సిన్ ఇస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సునీల్ , మండల విద్యాధికారి స్వర్ణ జ్యోతి అన్నారు. శనివారం వారు గాంధీ బొమ్మ సెంటర్ హై స్కూల్ నందు పిల్లలకు వ్యాక్సిన్ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లల కు నిర్భయంగా గర్భాశయ క్యాన్సర్ రాకుండ ఈ వ్యాక్సిన్ ఇప్పించండి అని సూచించారు. ఈ నెల 8 మణుగూరు ఏరియా ఆస్పత్రిలో (గుట్ట మల్లారం)లో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ హెచ్ పీ వీ వ్యాక్సిన్ ను ప్రారంభించబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సత్తెమ్మ, హెచ్ఐ అనసూయ, స్వరూప రాణి, రాంప్రసాద్, కృష్ణ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం

**- 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు-పెన్నులు పంపిణీ**

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 07;

పరీక్షలకు సిద్ధమవుతున్న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సహాయంగా పూర్వ విద్యార్థులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. 1992-93 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి కటకం సత్యనారాయణ తన తండ్రి కటకం కృష్ణ గారి జ్ఞాపకార్థం పాఠశాలలో చదువుతున్న 53 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, స్కేల్లు,పెన్నులను పంపిణీ చేశారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత ఉత్సాహంగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమాన్ని



పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ, విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం మంచి ఆలోచన అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొర్లకుంట శ్రీనివాసరావు, సంద్ర సత్యనారాయణ, చిలుక రాంబాబు, గరికపాటి అంజన్ రావు, బొజ్జ శ్రీనివాస్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యోగితవాణి, ఉపాధ్యాయులు జ్యోతి, ప్రశాంతి, శ్రీనివాస్, కృష్ణ, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ గారూ మీకు ఇది తగునా

- సిబ్బందితో వెట్టిచాకిరి
- సొంత పనులు చేయిస్తున్న సూపర్డెంట్
- తన కారును కాంట్రాక్ట్ సిబ్బందితో కడిగిస్తున్న వైనం
- హాస్పిటల్ ప్రాంగణంలోనే జరిగిన తంతు
- ఉన్నతాధికారులు జర స్పందిస్తారా?

**ఇల్లందు , మార్చి 07, ప్రభాతవార్త:**

పేదలకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి ఆ అధికారి పాలిట ఖిసొంత సామ్రాజ్యంఖిగా మారింది. రోగుల సేవలో తరించాల్సిన సిబ్బందిని సదరు సూపరింటెండెంట్ తన వ్యక్తిగత పనులకు వినియోగిస్తూ బరితెగిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, నైతిక విలువలను గాలికొదిలేసి కాంట్రాక్ట్ సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్న తీరుపై స్థానికంగా సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

**- కారు కడిగితేనే డ్యూటీ ?**

హాస్పిటల్ ప్రాంగణంలోనే తన సొంత కారును కాంట్రాక్ట్ సిబ్బందితో కడిగిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమయ్యాయి. డ్యూటీలో ఉండాల్సిన సిబ్బంది చేతిలో బకెట్, బట్ట పట్టుకుని కారు తుడుస్తూ కనిపించడం గమనార్హం. సొంత పనులకు సిబ్బంది వినియోగం కేవలం కారు కడగడమే కాకుండా, ఇతర వ్యక్తిగత పనులను కూడా సిబ్బందితోనే చేయిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**- అధికార గర్వం?**

అడిగేవారు లేరనే ధీమాతోనే సదరు అధికారి బహిరంగంగానే ఆసుపత్రి ఆవరణలో ఈ ఖివెట్టిచాకిరిఖి దందాను కొనసాగిస్తున్నారని బాధితులు



వాపోతున్నారు.

**- పర్యవేక్షణ కరువు**

ఉన్నతాధికారుల తనిఖీలు లేకపోవడం, స్థానికంగా ప్రశ్నించేవారు లేకపోవడంతో సూపరింటెండెంట్ ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. "రోగులకు సేవ చేయాల్సిన చేతులతో కారు కడిగించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు, మానవ హక్కుల ఉల్లంఘన కూడా."

**- ఉన్నతాధికారులు "జర దేఖో"..!**

జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి, విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ జీతాన్ని తీసుకుంటూ, ప్రభుత్వ సిబ్బందిని సొంత పనులకు వాడుకోవడంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ లక్షల రూపాయల ప్రజా వ్యయం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రయత్నం చేస్తుంటే ప్రభుత్వ ఆసుపత్రి పరువును బజారున పడే విధంగా ఇలా ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులపై వేటు వేస్తారా ?లేదా అనేది ప్రజలు చర్చించుకుంటున్నారు.

## స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి

- ఇల్లందులో అడిషనల్ కలెక్టర్ విద్యాచందన తనిఖీ

**ఇల్లందు, మార్చి 7, ప్రభాతవార్త:**



గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అడిషనల్ కలెక్టర్ విద్యా చందన సూచించారు. శనివారం ఇల్లందు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా 99 రోజుల



ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో పలు పంచాయతీలను ఆమె పరిశీలించారు. గ్రామపంచాయతీలో పేరుకుపోయిన చెత్తను సిబ్బంది అధికారులతో కలిసి స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన ప్రతి ఒక్కరు పంచాయతీలలో పరిశుద్ధ లోపం లేకుండా కాలువలను శుభ్రం చేయాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామాలను స్వచ్ఛత వైపు ముందుకు తీసుకెళ్లాలని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దన్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పంచాయతీలో 99 రోజుల కార్యాచరణ

**ఇల్లందు, మార్చి 7, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పాయం లలిత పంచాయతీ సిబ్బందిచే చెత్తను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పంచాయతీ పరిధిలోని 10వ వార్డులో పిచ్చి మొక్కలను తొలగించడం పాటు వార్డులలో నెలకొన్న సమస్యలను సైతం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు



బియ్యాని సుదర్శన్, అంగన్ వాడి టీచర్ కమల, మల్టీపర్పస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లందులో ముమ్మరంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులు

- ప్రతి వార్డును శుభ్రం చేయాలి

**ఇల్లందు, మార్చి 7, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్క వార్డును శుభ్రం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, కమిషనర్ గణేష్ లు సూచించారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా 17వ వార్డులో చెత్త, సీ అండ్ డి వ్యర్థాలను సిబ్బందిచే తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో మున్సిపల్ పరిధిలోని వార్డులన్నీ శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. 99 రోజులపాటు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మహిళా దినోత్సవ వేడుకలను సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వార్డులలో ఫాగింగ్ చేపట్టడం జరుగుతుందని, తద్వారా దోమల సంచారం తగ్గుముఖం పట్టి ప్రజలు అనారోగ్య పాలు కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ ప్రకాష్, మున్సిపల్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఇల్లందు, మార్చి 7, ప్రభాతవార్త:**



మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా శనివారం మండలంలోని విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపసర్పంచ్ గూడెల్లి రేణుక, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లకు పూల బొకేస్, స్వీట్లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యతని మహిళలు లేకుంటే ఈ సమాజమే లేదన్నారు. ఈ సమాజం ముందుకు సాగడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో కూడా వివిధ స్థాయిలో ఉన్న మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలను గౌరవించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి రజనీకాంత్, హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా కుమారి, ఉప సర్పంచ్ గుడ్డెల్లి రేణుక, వార్డు సభ్యులు దారావత్ వసంత, రెంటల సదా, గుగులోత్ భద్రు, స్కూల్ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ పెద్దలు కాశీ కుమార్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఘనంగా మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

**ఇల్లందు అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఇల్లందు ఏరియాలోని మహిళా ఉద్యోగులకు శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ఉత్సాహంగా ఆటల పోటీలు నిర్వహించారు. మహిళల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు, వారికి పని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సాహంగా పాల్గొన్న ఉద్యోగినులుజీఎం కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ పోటీల్లో వివిధ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. క్రీడా స్ఫూర్తితో సాగిన ఈ పోటీలు వీక్షకులను అలరించాయి. రేపే బహుమతుల ప్రధానంఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ.. ఈ రోజు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు, మార్చి 8వ తేదీన (ఆదివారం) అధికారికంగా నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి వి. అజయ్, సేవాసమితి ప్రతినిధులు, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్లు , ఏరియాలోని మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలి

## హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 7 ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరై విద్యా





ర్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచిన వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణని, సర్పంచ్ పగడాల రమాదేవి ని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు, పిఎం శ్రీ లో భాగంగా టూర్ లకు విద్యార్థులను తీసుకెళ్ళడం, కంప్యూటర్, డిజిటల్ క్లాస్, యోగా, కరాటే, క్రీడలు తదితర వాటిల్లో విద్యార్థుల కోసం చేస్తున్న వాటి గురించి వివరించారు. పాఠశాలకి సహకరిస్తూ ప్రతి పని అడగగానే చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని కొనియాడారు. ఈ సందర్భంగా వారంలో ఒక రోజు ఉపాధ్యాయ సిబ్బంది యూనిఫామ్ మాదిరి ధరించి రాష్ట్రంలో మన దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆదర్శంగా నిలవాలి అనగా పిల్లలు కరతాళ ధ్వనులు చేశారు. పంచాయతీ 6 వ వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ తండ్రి దమ్మపేట మాజీ ఎంపిపి, సర్పంచ్ పానుగంటి సత్యం జ్ఞాపకార్థం గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 566 మార్కులు సాధించి ట్రిపులఐటి సీటు సాధించిన ఎస్.కే నాసియా తల్లి తండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానిస్తున్న సందర్భంలో నగదును అందజేశారు, విద్యను ప్రోత్సహించడానికి గాను ప్రతీ సంవత్సరం ఇదే మాదిరి ప్రతి సంవత్సరం దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదోవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహం అందిస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జగపతి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి చిట్టిబాబు, కేవీ సత్యనారాయణ, పాకనాటి శ్రీను కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 7 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రికి చేరుకున్న ఆయన అక్కడి పరిస్థితులను, రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పట్టికలను, రికార్డులను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మణిదీప్‌తో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన మోలిక సదుపాయాలు, ఇతర సామాగ్రి తదితర వివరాలతో ఒక నివేదికను అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# కావిడగుండ్లలో రవన్న వర్ధంతి సభ

అశ్వారావుపేట అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్త కావడిగుండ్ల గ్రామంలో సర్పంచ్ బాడిస లక్ష్మణ్ రావు అధ్యక్షతన కామ్రేడ్ రవన్న వర్ధంతి సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సి పి ఐ యంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ రవన్న అతివాద, మితవాద పెడధోరణులను వ్యతిరేకిస్తూ ప్రజాపంథా రాజకీయాల్లో రవన్న కీలక పాత్ర పోషించారని తెలిపారు. సుమారు 20 ఏళ్లకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా ఉంటూ నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, ఉభయ గోదావరి జిల్లాల్లో ఉద్యమాలను నడిపించారని గుర్తు చేశారు. పీపుల్స్ వార్, జనశక్తి దాడుల వంటి క్లిష్ట సమయాల్లో దళాలతో, ప్రజలతో కలిసి ఉండి కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపిన నిత్య కృషివలుడు రవన్న అని కొనియాడారు. సిద్ధాంత పోరాటంలో 20 ఏళ్ల సమీక్ష, అడవి ఉద్యమ బాట రచనలు ఆయన మేధోశక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈనెల మార్చి 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ( రవన్న ) వర్ధంతి సభ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పార్టీ మండల నాయకులు కంగాల భూలక్ష్మి ్మ , బాడిస లక్ష్మణ్ రావు, వాసం పోతురాజు, కొమరం ముత్తమ్మ, కంగాల కన్నయ్య, జోడె కృష్ణ, తెల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.






# పేట మున్సిపాలిటీని సుందరంగా తీర్చి దిద్దుతా

## ప్రజాపాలన ప్రారంభ వేడుకలో ఎమ్మెల్యే జారె

## మహిళ కౌన్సిలర్‌లకు ఘన సన్మానం

అశ్వారావుపేట రూరల్, మార్చి 7 ప్రభాతవార్త: నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీని సర్వాంద సుందరంగాతీర్చిదిద్దుతా అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా కౌన్సిలర్లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. మహిళలకు సమాజంలో మరింత గౌరవం, అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా స్థానిక కూడలి వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అధికారులు కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ 4వ వార్డులో డ్రైనేజీలను శుభ్రం చేసే పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగిస్తూ పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష ్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. !!ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీ రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, మార్చి 7 ప్రభాతవార్త: బిఆరఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండలంలో పర్యటించారు. మండలంలని గుమ్మడివల్లిలో నాజర్ ఆహ్వానం మేరకు వారి నివాసానికి మండల నాయకులతో వెళ్ళి స్థానిక రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకొని భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్ళాలో పలు సూచనలు చేశారు. కోయరంగాపురంలో ప్రమాదవశాత్తు కారం మల్లయ్య ఇల్లు కాలి పోవడంతో వారి గ హానికి వెళ్ళి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సాయం అందజేశారు. అధికారాలతో మాట్లాడి ఇళ్ల మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. నారాయణపురంలో కాటూరి నాగయ్య మేనకోడలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. బిఆరఎస్ నాయకుడు జక్కుల రాంబాబు మాతృమూర్తి జక్కుల నాగమణి మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో కోయరంగాపురం సర్పంచ్ సోడెం చిన్ని గంగమ్మ, నాయకులు చందా లక్ష్మీ ్మనర్సయ్య, మిండ దుర్గారావు, పుట్ట సత్యం తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50లక్షలఎల్ఓసీ మంజూరు

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

కారేపల్లి మార్చి 7 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన లక్ష్మి మ్రకి గుంపెనపల్లి విజయలక్ష్మి మ్ర కి అత్యవసర వైద్య చికిత్స కు ఖమ్మం ఎంపీఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రెండు లక్షల 50వేల రూపాయలు కు సంబంధించి ఎల్ఈఓసిని శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన గుంపెనపల్లి విజయలక్ష్మి మ్ర కి రూ. 2, 50,000విలువ చేసే ఎల్ వోసీ ( లెటర్ ఆఫ్ క్రెడిట్ ) మంజూరైంది. తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న బాధితురాలు ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి.. తన గోడును వెళ్ళబోసుకోగా.. మానవతా దృక్పథంతో స్పందించిన ఎంపీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీంతో.. నిజామ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు.. రూ. 2.50లక్షలను కేటాయించగా.. ఆ మంజూరు పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి శనివారం హైదరాబాద్ లోని తన నివాసంలో అందజేసి, విజయలక్ష్మి మ్ర త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా.తమ బాధ తెలుసుకొని వైద్య చికిత్స కు అండగా నిలిచిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర్మమ విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

వైరా రూరల్ మార్చి 7 ప్రభాతవార్త

వైరా మండలం విప్పలమడక తాడిపూడి గ్రామాలలో ప్రజా పాలనప్రగతిప్రణాళికకార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు ను ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభించారు. అనంతరంవి ప్పలమడక గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వైరా మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు గ్రామాల అభివృద్ధి కోసం మండల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రజా పాలన కార్యక్రమం 99 రోజులపాటునిర్వహించబడుతుందని తెలిపారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సక్రు నాయక్ తాసిల్దార్ సురేష్ బాబు మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు సర్పంచులు జవ్వాజి అశ్విని మేడా హేమీమా చక్రపాణి మండల అధికారులు గ్రామపంచాయతీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రాయిగూడెం గ్రా మానికి చెందిన సత్తి లింగమ్మ ఇటీవల మృతి చెందారు.శనివారం జరిగిన ఆమె దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి,డి సిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాద వ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు.సత్తి లింగమ్మ ప విత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. కన్నతల్లి లేని లోటు ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగి ల్చిందని విచారం వ్యక్తం చేశారు.ఇటు వంటి సమయంలోనే ధైర్యం కోల్పోకూడ దని,వారి కుమారులకు,కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్ర మంలో రుక్కి తండా పంచాయతీ సర్పంచ్ గుగు లోత్ రమాదేవి,గుగులోతు రవి, ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య, సత్తి సైదులు,సత్తి లింగయ్య,సత్తి నరసయ్య సత్తి చిట్టిబాబు, చిన్న బోయిన సత్యం, ఉబ్బని రాములు,చిన్నబోయిన రామకృష్ణ, గుగులోతు మంగ, బాస్, శివుడు, గుగు లోత్ కిషన్,కానబోయిన బిక్షం,బాధావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాద్,ఒరుగంటి యుగంధర్,ఒట్టే బాబు,ఒట్టే కోటయ్య పాల్గొన్నారు.



## జగన్నాథపురంలో ఉచిత పశువైద్య శిబిరం

తల్లాడ, మార్చి 07, ప్రభాతవార్త

పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఎ. కృష్ణవేణి ప్రారంభించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనస్ పశువులకు వైద్య చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు బాబూరావు, లక్ష్మణరావు, సత్యనారాయణ, రమేష్, పశువైద్య సిబ్బంది నాగరాజు, ఏడుకొండలు, గోపాలమిత్రలు, సూపర్వైజర్ శివకృష్ణ పాల్గొన్నారు.



## నేడు కామేపల్లి లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

### కొత్త లింగాల ఏఈ శ్రీనివాసులు

కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ కామేపల్లి ఫీడర్ లోని కామేపల్లి, ఊటు కూరు, రామకృష్ణాపురం గ్రామాలలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుందని కొత్త లింగాల ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శనివారంతెలిపారు.విద్యుత్ సరఫరా కు అంతరా యం కలిగించే చెట్ల కొమ్మలను తొలగిం చడం జరుగుతుందని, లైన్ లలో మర మ్మతు పనులు నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరాను ని లి వి వే స్తు న్న ట్లు తె లి పా రు . వి ద్యు త్ వినియోగదారులు, గృహ విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.






## ప్రాథమిక పాఠశాల వైరా నందు ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు

వైరా టౌన్ మార్చి 7 (ప్రభాతవార్త)

స్థానిక ప్రాథమిక పాఠశాల, వైరా నందు ఐదవ తరగతి పిల్లలకు



ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగవత్తిని స్వప్న ఆధ్వర్యంలో ఫేర్ వెల్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి నిమ్మతోట శ్రావణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలబాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కౌన్సిలర్ శ్రీమతి నిమ్మతోట శ్రావణి కి ఉపాధ్యాయ బృందం చే ఘన సత్కారం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని కౌన్సిలర్ శ్రీమతి నిమ్మతోట శ్రావణి స్వయంగా వడ్డించినందుకు, సంతృప్తి వ్యక్తం చేసారు.

## తల్లాడలో ముమ్మరంగా ప్రగతి నివేదిక పనులు

తల్లాడ, మార్చి 07, ప్రభాతవార్త

99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ నగర్, తల్లాడ గ్రామాల్లో చేపట్టిన పనులను ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఏపిఓ కోటయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా



సర్పంచ్‌లు పెరిక నాగేశ్వరరావు, మర్సకట్ల ఇందిరలతో కలిసి వారు జేసిబిల ద్వారా చేస్తున్న అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పంచాయితీ అభివృద్దే ధ్యేయంగా పనులు చేపట్టాలని కోరారు. తల్లాడలో డ్రైన్ల సమస్య ఉండగా యజమానులు కొందరు తమ పైప్‌లు పగలకుండా పనులు చేపట్టాలని కొందరు, డ్రైన్లలో పైప్‌లు పగిలితే మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని, మరి కొందరి హెచ్చరికల నేపథ్యంలో తల్లాడ సర్పంచ్ దగ్గరుండి ఎన్నో ఏళ్ళ జటిల సమస్యపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎన్‌యు ఎంవి కృష్ణారావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మర్సకట్ల బాబూరావు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ట్రాఫిక్ ఇబ్బందులు

తల్లాడ, మార్చి 07, ప్రభాతవార్త

స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో ఎన్నో ఏళ్ళ నుండి పేరుకుపోయిన ప్రధాన సమస్యపై నేషనల్ హైవే అధికారులు శనివారం చేపట్టగా ట్రాఫిక్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి రింగ్ రోడ్డు వద్ద ఉన్న పైప్‌లైన్ ల ద్వారా నీరు బస్టాండ్ వైపు వెళ్ళాల్సి ఉండగా పైపుల్లో మట్టి కూరుకుపోయి వర్షం వస్తే రింగ్ రోడ్డు సెంటర్ వరదను తలపిస్తుండగా ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిలు ప్రజలెదుర్కొంటున్న సమస్యపై దృష్టి సారించి నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామాల్లో ప్రారంభమైన ప్రజాపాలన... ప్రగతి ప్రణాళిక..

## - పరివేక్షించిన ఎంపీడీవో, ఎంపీఓ...

**సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం శనివారం నుండి గ్రామాల్లో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తొలి రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలను అధికారులు చేపట్టటం జరిగింది. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఆయా గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే చర్యల్లో భాగంగా అధికారులు చొరవ తీసుకోనున్నారు. సత్తుపల్లి మండలంలో తొలి రోజున ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎం పి ఓ జ్యోత్స్న దేవి, నారాయణపురం, బేతపల్లి, రామ గోవిందపురం, రేజర్ల, కిష్టాపురం, తుంబూరు, సదాశివుని పాలెం, చెరుకుపల్లి, యాతాలకుంట, కిష్టారం, తదితర గ్రామాల్లో పై అధికారులు



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పనులు తీరును పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు, దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) మందపాటి మోనిక రెడ్డి, భీమిరెడ్డి అరుణ, కాకర్ల రేవతి, కూసంపూడి వీరబాబు, పలువురు సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

# లంకా సాగర్ పిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం

## - స్వయంగా వైద్యం చేసిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి, మార్చి 07, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి పదంలో 90 రోజులు యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పెనుబల్లి మండలం లంకా సాగర్ గ్రామం పిహెచ్ సి లో ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లంకాసాగర్ ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాగమయి ఒక డాక్టర్ గా స్వయంగా వైద్యం అందించారు. ఈ కార్యక్రమం లో పిహెచ్ సి డాక్టర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు,



పెనుబల్లి మండలం, లంకాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న మట్టా

**కల్లూరు, మార్చి 07, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం, యర్రబోయినపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు దయానంద్ కి శాలువాతో సత్కరించి బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, పోట్రూ అర్జున్ రావు, కాకర్ల



రంగారావు, బండి శ్రీను, బత్తుల రాము, గూడ జోజి, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ ముందస్తు వేడుకలు

**కల్లూరు, మార్చి 07, ప్రభాతవార్త:**

కల్లూరు లోని ఉషోదయ మండల సమైక్య కార్యాలయంలో శనివారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు ఉంటుందని ఏపీఎం అశోక రాణి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పనిచేస్తున్న వివో ఏలు అందరూ క్షేత్రస్థాయిలో మహిళాభివృద్ధికి కృషి చేయాలని పలు రంగాలలో పలు విధాలుగా అవగాహన కల్పించాలని ఐకెపి, ఎపిఎం, వివో ఏ లను కోరారు. లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు, ప్రత్యేక రుణాలు లక్ష్యాలను మార్చి నెలలో



సాధించాలని కోరారు. కుటుంబాల అభివృద్ధికి వ్యక్తిగత అభివృద్ధికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి బకాయి లక్ష్యాలను నూరు శాతం సాధించాలి

**కల్లూరు, మార్చి 07, ప్రభాతవార్త:**

స్త్రీ నిధి బకాయి లక్ష్యాలను 100 సాధించాలని రీజినల్ మేనేజర్ రవీంద్ర నాయక్ వివో ఏ లకు ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను లక్ష్యాలను సాధించాలని స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ ఉషోదయ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కల్లూరు చెల్లింపుల్లో ముందంజలో ఉందని అన్నారు. శ్రీనిధి ద్వారా మహిళలు అనేక రంగాలలో జీవనోపాదులు ద్వారా లబ్ధి పొందారని దాని ద్వారా వచ్చిన లాభాలను వసూళ్ల ద్వారా వచ్చిన నగదును ఆన్లైన్లో చెల్లింపులు చేయాలని కోరారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది అభివృద్ధి పొందేందుకు వివో ఏ కృషి



చేయాలని కోరారు. మహిళ సమాఖ్య సభ్యులందరూ అవసరాలను తీర్చేందుకు శ్రీనిధి అందరికీ సహకరిస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ వేణుగోపాల చారి, ఏపిఎం అశోక రాణి, సి ఆర్ పి లు కుసుమకుమారి, కళ, మండల సమైక్య కార్యదర్శి నాగమణి ,వివో ఏలు, సిసిలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి07:**

మణుగూరు మున్సిపాలిటీలో శనివారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను, డ్రైనేజీ శుభ్రం చేయడం, చెత్తకుప్పలను ట్రాక్టర్ల లోకి ఎత్తివేసే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్, డిటి రామారావు, ఆర్ఐ గోపి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కుబేర ఆంజనేయ స్వామి ప్రతిష్ఠా మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**పెనుబల్లి, మార్చి 07, ప్రభాతవార్త:**



పెనుబల్లి బీసీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన కుబేర ఆంజనేయ స్వామి వారి ప్రతిష్ఠా మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులు శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 24వ తేదీన మంగళ తోరణం, గణపతి సహిత కుబేర ఆంజనేయ స్వామి వారి జలాభిషేకం తదనంతరం గ్రామోత్సవం 25వ తారీకు గణపతి పూజతో ప్రారంభమై స్వామివారి ప్రాణ ప్రతిష్ట, అన్నదానం, స్వామి వారి శాంతి కళ్యాణము, బలిహరణ తదితర కార్యక్రమాలు నిర్వహింపబడతాయని, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పెద్దలు, ఆడపడుచులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ ఇంద్రగంటి మహేష్ శర్మ, ఆచంటి శ్రీనివాసరావు, తేజావత్ బిక్కు, తేజావత్ సుక్కు, భూక్యా బాలాజీ, నల్లయన్ చంద్రం, భూక్య రాము, తేజావత్ మంగు, సుంకర నాగయ్య, వంగా సత్యనారాయణ, చిట్లూరు సత్యనారాయణ, షేక్ పాషా, మిట్టపల్లి నరేంద్ర, మిట్టపల్లి కిరణ్ కుమార్, అనుమోలు సాంబశివరావు, జిల్లెల్ల కృష్ణ, జె.వి సుంకర రామారావు, సింగిశాల రాంబాబు, మద్దెల రమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర బ్రాంచ్ కెనాల్‌కు కనీసం 800 క్యూసెక్కులు నీటిని వదలాలి

**కల్లూరు, మార్చి 07, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు మధిర బ్రాంచ్ కెనాల్ కు కనీసం 800 క్యూసెక్కులు నీటిని వదలాలని కల్లూరు డివిజన్ ఎన్ఎస్పి అధికారులకు రైతుల విన్నవించుకున్నారు. కల్లూరు మండలం లోని వరి పంట ప్రస్తుతం చిరు పొట్ట దశలో ఉన్నది పొట్ట దశలోనే వరి పంటకు నీరు అవసరం అధికంగా ఉంటుంది పొట్ట దశలో నీటి ఎద్దడికి గురైతే దిగుబడి కూడా తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వారాబంధిలో మధిర బ్రాంచ్ కు పది రోజులు పైగా నీటి విడుదల నిలుపు చేయటం ఎర్ర నేలలు నీటి ఎద్దడికి గురి అవుతుండగా బ్రాంచ్ కు 500 క్యూసెక్కులు మాత్రమే వదలడం వలన రైతుల భూములకు నీరు అందడం లేదు. ఈ పొట్ట దశలో కనీసం 800 క్యూసెక్కులు నీరు వదులుతేనే రైతులు పంట పొలాల్లో చేరుతాయని అంటున్నారు కనీసం 10 రోజులు పొట్ట దశలో ఉన్న పైరును కాపాడటానికి చివర పొలాల వరకు నీరు చేరటానికి బ్రాంచి మీద అధికారులు పర్యటించి నీటిని అందించవలసిందిగా రైతులు కోరుచున్నారు.

# బోడ్లపాటి వెంకన్నకు ఘన నివాళ్ళు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి07:**



మణుగూరు పట్టణ ప్రముఖులు ( డీఎన్ సీ వెంకన్న ) బొడ్లపాటి వెంకన్న(65) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలియగానే పలు పార్టీల నాయకులు, ప్రముఖులు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పెద్దఎత్తున తరలి వచ్చి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబం సభ్యులను పరామర్శించారు. అయన ఆత్మ ఎక్కడున్న శాంతించెకురాలని ప్రార్థించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## కళాశాల భవననిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

### భవన నిర్మాణంలో నిరక్ష్యం తగదు

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో ప్రభుత్వం నిర్మిస్తున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిందని సంబంధింత గుత్తేదారు సకాలంలో భవనం నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని బీజేపీ జిల్లా నాయకులు



గుండా ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో మంది పేద విద్యార్థుల కలల స్వప్నం ఐన జూనియర్ కళాశాల భవన నిర్మాణం అసంపూర్తిగా మిగలడం విస్మయం కలిగిస్తుందన్నారు. అసంపూర్తిగా పూర్తి ఐన భవన నిర్మాణం ను శనివారం మండలకేంద్రంలోని బీజేపీ వార్డు సభ్యులు, నాయకుల ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు గుత్తేదారు చేసిన పనులలో కూడా నాణ్యత లోపించడం, మిగతా పనులు పూర్తి చేయకుండా వదిలివేయడం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల విద్యాపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యం అద్దం పడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు సంబంధిత పనులు తక్షణం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మంద నవ్వ చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, ఆడెపు మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడుగా మారిన ఎంపీడీవో యర్రయ్య

### పాఠశాల తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎక్కడా చెత్త కనిపించకుండా....

### క్లీన్ పాఠశాలలుగా ఉండాలిఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య ఉపాధ్యాయుడుగా మారి ఏకంగా విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. నోట్ పుస్తకాలను తనీఖీ చేశారు. బోర్డు పై అక్షరాలు వ్రాసి విద్యార్థులను మాట్లాడించి తెలుసుకున్నారు. వారితో పాటు కలిసి మధ్యాహ్న భోజనాలు చేశారు. ఈ సంఘటన శనివారం ముజ్జుగూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగింది. స్థానిక ఎంపీడీఓ యం.యర్రయ్య ఆకస్మికంగా ముజ్జుగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బోర్డు పై వ్యాక్యం వ్రాసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రగతి సామర్థ్యాలను పరిశీలించారు. నోట్ పుస్తకాలను తనీఖీ చేశారు. బోధన గురించి విద్యార్థులను పలు విషయాలు అడిగి వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పాఠశాలలోని తరగతి నదులలో వ్యర్థాలు కనిపించవద్దన్నారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఇంటి వద్ద ఉన్నామనే భావన కలిగేలా పాఠశాలలు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనతో గ్రామాల అభివృద్ధి సాధ్యం

*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంగాపురంతండా సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి



వెల్లడించారు. శనివారం మంగాపురంతండాలో రెండో రోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. 99 రోజుల పాటు జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు రూపురేఖలు మారనున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ డి. నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థుల ఆరోగ్యంతో ప్రభుత్వం ఆటలు

### బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

ముక్కిపోయిన బియ్యం వండి పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముక్కిపోయిన బియ్యంతో భోజనం పెట్టడం బాధాకరం అని అన్నారు. ప్రతి



రోజూ విద్యార్థులు ఇలాంటి భోజనం ఎలా చేస్తున్నారో అర్థం కావడం లేదనని, దీనిని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేవి అన్ని అబద్ధాలు అని అర్థం అవుతుందని అన్నారు. ఇలాంటి ముక్కిపోయిన వాసన వచ్చే భోజనం నిరుపేద విద్యార్థులకు అందిస్తూ వారి ఆరోగ్యంతో చెలగాటం ఆడటమే ఆడుతుందని అన్నారు. ఇలాంటి భోజనం మీ పిల్లలకు పెడతారా..? అని అడుగుతున్నాం. పాఠశాల హెడ్మాస్టర్ ని సంప్రదిస్తే వారు అందుబాటులో లేకపోవడం విచారకరం. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో, క్యాంప్ కార్యాలయంకు కూతవేటు దూరంలో ఉన్న పాఠశాలలో ఇలాంటి పరిస్థితి ఉంది అంటే, మిగతా పాఠశాలలలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలి

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులంతా పని చేయాలని జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, ఎంపీవోలు అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా పాలేరు పంచాయతీలో నిర్వహించిన యాక్షన్ ప్లాన్ లో భాగం పారిశుధ్య కార్యక్రమాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన 99రోజుల ప్లాన్ లో భాగంగా ప్రభుత్వ అన్ని శాఖలు సమన్వయంతో పురుగమనం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా



గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ హరీష్, పాలక వర్గం సభ్యులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




## మాలమహనాడు జేఏసీ ఆధ్వర్యంలో ఎదులాపురం మున్సిపల్ చైపర్సన్ కు సన్మానం

*ఖమ్మం రూరల్,ప్రభాతవార్త*

ఎదులాపురం మున్సిపల్ చైపర్సన్ గా ఇటీవల ఎన్నికైన పోకబత్తిని



అనిత ను పార్టీలకు అతీతంగా మాలమహనాడు జేఏసీ ఆధ్వర్యంలో అసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువతోఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సి,ఎస్టీ,బీసీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా సంఘం వ్యవస్థాపకులు జై భీమ్ నారమల్ల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు, నాగటి దుర్గాప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు(వెంకటగిరి,9వ వార్డు)బిందె రమేష్,పాలపాటి మిన్ను,డాక్టర్ ఆర్ఎంపి జమ్మి వీరబాబు,మాలమహనాడు సీనియర్ జిల్లా నాయకులు తురక నాగేశ్వరరావు సన్మాన కార్యక్రమం లో ఉన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం సైన్స్ ఉపయోగపడాలి

### ప్రకృతి ఆశ్రమం వైద్యులు డాక్టర్ రామచంద్ర వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :*

సైన్స్ పరిశోధనలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగ పడాలని నేలకొండపల్లి ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర వెల్లడించారు.పి.ఎం.ఉషా(రూసా), ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు శనివారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరైన డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ సైన్స్ తో జీవితానికి ఉన్న పార్శ్వాలను ఈ సదస్సు కల్పించిందన్నారు. ఈ తరం విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. మధ్యయుగంలో శాస్త్రీయ పరిశోధనలు చేసినందుకు ప్రతిఫలంగా మేధావులకు, శాస్త్రవేత్తలకు శిక్షలు వేసేవారని, కానీ నేడు జ్ఞానం ఉన్నవారికి గౌరవం ఇవ్వాలన్నారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు వారి లక్ష్యాలను ఎంచుకుని ధైర్యంగా ముందుకెళ్లాలని ఆయన చెప్పారు. మరొక అతిథి కాకతీయ యూనివర్సిటీ భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జి.మంజుల మాట్లాడుతూభౌతిక శాస్త్ర సూత్రాల ప్రకారమే తెలంగాణలో దేవాలయాల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ సదస్సులో విశిష్ట అతిథి యువ చరిత్రకారుడు, టార్చ్ సెక్రటరీ అరవింద్ ఆర్య, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్య ప్రసాద్, జి పద్మావతి, సదస్సు కన్వీనర్ ఎన్. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి వెంకటేశ్వర్ రెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ మాదినేని సునీత

**వైరా టౌన్ మార్చి 7 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో అ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత శనివారం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల మొదటి సంవత్సరం 10 నెలల చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం మరియు తల్లి పిల్లలకు బాలామృతం కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుంది అని తెలుసుకొని రిజిస్టర్ పరిశీలించారు, అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించిన అనంతరం బాలామృతం



కోడిగుడ్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఆర్పి బుడిగి సునీత, ఏఎన్ఎం శ్రీలత ఆశ వర్కర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో బాస్కెట్‌బాల్ సంబరం

**- క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు, మార్చి 7, (ప్రభాతవార్త:**



క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం స్థానిక జెకె కాలనీలోని సింగరేణి క్రీడా మైదానంలో కోరం పుల్లయ్య సింగమ్మ మెమోరియల్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన కోరం పుల్లయ్య సింగమ్మ మెమోరియల్ ఫుట్బాల్ పోటీలను మూడు సంవత్సరాల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. తన తల్లి 1980లో మృతి చెందారని,




తన తండ్రి ఏడాదిన్నర క్రితం మృతి చెందినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని గెలిచినవారు గర్వపడవద్దని, ఓడినవారు నిరుత్సాహానికి గురికావద్దని సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వారి ప్రతిభను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు తహసిల్దార్ కోట రవికుమార్, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్రాస్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

**– ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**టేకులపల్లి మార్చి 7 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికుల తో కలిసి శ్రమదానం చేసి వీధులను శుభ్రపరిచారు మద్రాసు తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేసి ఐటీడీప ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఎంపీడీవో



మల్లీశ్వరి మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు హౌసింగ్ ఏఈ గణేష్ ఈది గణేష్ స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ సులానగర్ స్కూల్‌లో మండల స్థాయి బాలమేళా

**టేకులపల్లి మార్చి 7 ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ సులానగర్ స్కూల్ లో మండల స్థాయి బాలా మేలా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవదాసు ఆధ్వర్యంలో మండలంలోని 6 కాంప్లెక్స్ స్థాయిలో గత వారంలో ప్రతి పాఠశాల నుండి తెలుగు గణితం ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ ఇంగ్లీష్ తెలుగు లో



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో ప్రతి కాంప్లెక్స్ నుండి సబ్జెక్ట్ లో 5 గురు స్టోరీ టెల్లింగ్ లో 5 గురు చొప్పున 1 తరగతి ఇసిక పీఎస్ గోప్య తండా, 2 తరగతి కె రోహిత పిఎస్ చింతలంక 3 తరగతి అనుశ్రీ రోల్లపాడు, 4 తరగతి అక్షి త ఈ కార్యక్రమం ను ఆర్ పి లు గా వి రమేష్ బాబు మంగిలాల్ సారయ్య సార్ విష్ణు ప్రియ రాథోడ్ వెంకట్రామ్ ఫూల్ సింగ్ మంది విద్యార్థులు సబ్జెక్ట్ మరియు 30 మంది విద్యార్థులు స్టోరీ టెల్లింగ్ లలో పరీక్ష నిర్వహించి జిల్లాస్థాయి లో ప్రతి తరగతి నుండి ఒక్కకరు చొప్పున 5 గురు విద్యార్థులు సెలెక్ట్ చేశారు స్టోరీ టెల్లింగ్ లో ప్రతి తరగతి నుండి ఒక్కకరు చొప్పున 5 గురు విద్యార్థులు సెలెక్ట్ విజేతలుగా నిలిచారు

## గోనెల విజయలక్ష్మి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఆళ్ళ మురళి

**టేకులపల్లి మార్చి 7 ప్రభాతవార్త :** ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి ్మ అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు అల్లం మురళి వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రైలు బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



చింతలపూడి శేఖర్ చంకుపల్లి సర్పంచ్ వీరన్న చంకుపల్లి నాయకులు కిషన్ బలిశెట్టి సుందర్ రాజు బత్తుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## విప్పలమడకను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతా

**గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా**

**మేడా శంకరయ్య సుశీలమ్మ ట్రస్ట్ సేవలు భేష్**

**విప్పలమడకలో రూ. 3.50 లక్షలతో సామాజిక కార్యక్రమాలు**

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**వైరా రూరల్ మార్చి 7 ప్రభాతవార్త**

వైరా మండలంలోని విప్పలమడకను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. విప్పలమడక గ్రామాన్ని తాను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. అందుకోసం ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. విప్పలమడక గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి మాట్లాడుతూ విప్పలమడక గ్రామాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకోవాలని కోరారు.



అంతేకాకుండా గ్రామంలో సైడ్ డ్రైన్లు నిర్మించాలని , పొలాలకు వెళ్లే రహదారులను మెటల్ రోడ్లుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. వీటితో పాటు అనేక సమస్యలు పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దింతో స్పందించిన ఎమ్మెల్యే విప్పలమడక అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయానికి రూ. 65 వేలు విలువ చేసే రెయిన్ ప్రూఫ్ టెంట్, 100 కుర్చీలను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రూ. 3.50 లక్షలతో గ్రామంలో సామాజిక సేవలు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ట్రస్ట్ సేవలు భేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, ఎంపీడీవో సక్రియ, తహసిల్దార్ సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి, ఉప సర్పంచ్ బూర్గు లూర్దమ్మ, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, వీరంశెట్టి శ సీతారాములు తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ లు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవులు, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## బానోత్ లక్ష్మి కి ఉత్తమ మహిళా రైతు పురస్కారం

**అభినందించిన జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్**

**హర్షం వ్యక్తం చేసిన రైతులు, గోవింద్రాల గ్రామస్తులు**

**కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బానోత్ లక్ష్మి ్మ ఉత్తమ మహిళా రైతు పురస్కారం అందుకున్నా రు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బానోతు లక్ష్మి ్మ కి ఖఉత్తమ మహిళా రైతు నాయకత్వ పురస్కారంఖ లభించింది. హైదరాబాద్ లో నిర్వహిం చిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును అందుకున్నారు. పర్యాటక కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి చేతుల మీదు గా ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. లక్ష్మి ్మ కార్బైడ్ రహిత రాష్ట్ర మామిడి ఆదర్శ రైతు భానోత్ లక్ష్మణ్ సతీమణి. ఆమె పురస్కారం ను అందుకోవడం పట్ల మహిళా రైతులు, రైతులు, మామిడి రైతులు, గ్రామస్తులు, మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. 2012 నుండి బానోత్ లక్ష్మణ్ లక్ష్మి ్మ దంపతులు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో కార్బైడ్ రహిత మామిడి కాయలనుజిల్లా వాసులకు విక్రయిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు. మామిడి తోటల సాగులో లక్ష్మణ్ దంపతులు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపును పొందారు. ఆదర్శవంతంగా నిలిచారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### రాజకీయాల్లో మహిళలది కీలక పాత్ర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలందిస్తాం

### వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాపా చంద్రకళ

వైరా రూరల్ మార్చి 7 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ కాపా చంద్రకళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైరా మండలంలోని విప్పలమడక గ్రామ పంచాయితీ కార్యాలయంలో మహిళా గ్రామ సభను శనివారం







నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేడా హేమీమా చక్రపాణి అధ్యక్షతన జరిగిన సభలో కాపా చంద్రకళ ప్రసంగించారు. మహిళలు రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని కొనియాడారు. కుటుంబాన్ని చక్కబెట్టటంలో మహిళల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ పంచాయితీ 15 రోజుల్లోపు ఫ్రీజర్ బాక్స్ ను వితరణగా ఇస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ గ్రామంలో తమ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం చైర్ పర్సన్ కాపా చంద్రకళ, 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి మ్రలకు గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి, ఉపసర్పంచ్ బూర్గు లూర్ధమ్మ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా చైర్ పర్సన్ కు గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో కాపా చంద్రకళ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి మ్ర, ఉపసర్పంచ్ బూర్గు లూర్ధమ్మ, లయన్స్ క్లబ్ జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాను పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్లు వీరపనేని చెన్నకేశవరావు, కొలికొండ వీరభద్రరావు, గ్రామ కార్యదర్శి కాంపెల్లి ధనమ్మ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, ముత్తమాల దేవానందం, గరిడేపల్లి శ్రీనివాసరావు, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల వెంకటరత్నం, కాశిమాల సామేలు, తేళ్ళూరి వెంకటయ్య, బూర్గు నందిని, ఏఎన్ఎం వసంత రాణి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంటల సర్వే ను శరవేగంగా పూర్తి చేయాలి

### కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ వెల్లడి

నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

డిజిటల్ పంటల సర్వేను శరవేగంగా పూర్తి చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ వెల్లడించారు. శనివారం ముజ్జుగూడెం, బైరవునిపల్లి గ్రామాలలో పంటల సర్వే నమోదును క్షేత్ర



స్థాయిలో ఆయన పరిశీలించారు. వాలంటీర్ల కు పలు సూచనలు చేశారు. స్థానిక రైతు పోలంపల్లి నాగేశ్వరరావు నూతనంగా సాగు చేస్తున్న డాన్ 75 అనే రకం వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ యం.సతీష్ మాట్లాడుతూ పాలేరు డివిజన్ లో డిజటల్ పంటల సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదును ఎప్పటికప్పుడు ఏవోలు పర్యవేక్షి ంచాలని చెప్పారు. వరి పంటలలో తెగుళ్ల పై అప్రమతంగా ఉండాలని అన్నారు. అనంతరం, రైతు వేదిక లో చెత్త చెదారంను తొలిగించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, వ్యవసాయ విస్తీరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయండి

### బిజెపి రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు, నున్నా రవికుమార్ పిలుపు

నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :

కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిజెపి శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్వారా బిజెపి పార్టీని బలోపేతం చేయాలనిబిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, బిజెపి రాష్ట్ర నాయకులు, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 మండల స్థాయిలో బిజెపి పార్టీ నాయకులకు, బూత్ అధ్యక్షులకు ప్రశిక్షణ శిభిరం శనివారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు భారతీయ జనతా అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బిజెపి పార్టీ జెండాను ముఖ్య అతిథులు బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ మూల సిద్ధాంతం, కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాల గురించి ప్రజలకు పార్టీ శ్రేణులు వివరించాలని చెప్పారు. పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకన్మతవాదం, సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రచారం చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కార మార్గం చూపాలని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, జ్వాల నర్సింహరావు, దుర్గా ప్రసాద్ రెడ్డి, మన్నె కృష్ణారావు, షేక్ షరీఫుద్దీన్, మండల ప్రభారి కళ్ళెం విజయారెడ్డి, బిజెపి నాయకులు రాఘవరావు, భువనసి దుర్గారావు, మల్లేబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, గోపి, సత్యనారాయణ, కొండా హర్ష వర్ధన్, తేజవత్ మల్లికార్జున్, ఎలిగేటి నరసింహారావు , ఎలిగేటి వెంకటేష్, గురజాల వీరబాబు, మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా వార్షికోత్సవ వేడుకలు

### విజేతలకు బహుమతుల ప్రధానం

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

### విద్యార్థులు విద్యారంగంలో రాణించి బావి జీవితాన్ని బంగారు మయం చేసుకోవాలి

### జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వర రావు

కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ 24వ, వార్షికోత్సవ వేడుకలను శనివారం కన్నుల పండుగగా కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు కొమ్మినేని రాజ్యలక్ష్మి మ్ర ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.ప్రతిభ కనబరిచిన, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.జిల్లా ట్రస్మా అధ్యక్షులు గుర్రం కాంతారావు,







జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరా వు,జిల్లా కోశాధికారి వై.నాసరయ్య, కామే పల్లి డివిజన్ అధ్యక్షులు అమిరినేని దయానంద్,జనరల్ సెక్రెటరీ చిన్నం వెంకమ్మ రాజు,గ్లోబల్ స్కూల్ ఇన్చార్జ రవి,బుక్స్ ప్రొప్రైటర్ పాలూరి సుధాకర్,ట్రస్మా సభ్యులు,చేతులు మీదుగా బహు మతులను అందజేశారు.విద్యార్థులు విద్యారంగంలో రాణించి భావి జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలని కోరారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.స్కూల్ నిర్వహణ, విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల నాణ్యమైన బోధన తది తర అంశాలను ప్రశంసించారు.సమర్ధ వంతంగా పాఠశాల నిర్వహిస్తూ సమగ్ర విద్యాభివృద్ధికి, సామాజిక అభ్యున్నతికి, ఉత్తమ ఫలితాల సాధనకు నిరంతరం కృషి చేస్తున్న కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు,హెచ్ఎం రాజ్యలక్ష్మి మ్ర, ఉపాధ్యాయులను వారు అభినందిం చారు.ఘనంగా నిర్వహించిన స్కూల్ వార్షికోత్స వం, పేరెంట్స్ సమావేశంలో ఉపాధ్యాయులు ఎస్ డి ఆయేషా,సిహెచ్ ఉమాదేవి, తులసి, రవికుమార్, ఆయే షా, స్వరూప, ఈశ్వరి, మోనిక, వీరానికా తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులంతా పని చేయాలని పంచాయతీ సర్పంచ్ మేడేపల్లి విజయ, ఉప సర్పంచ్ శీలం జానయ్య అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా గట్టుసింగారం గ్రామంలో నిర్వహించిన యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన 99రోజుల ప్లాన్ లో భాగంగా ప్రభుత్వ అన్ని శాఖలు సమన్వయంతో పురుగమనం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సాలె ఉపేందర్, పాలక వర్గం సభ్యులు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి జిల్లా కు తీవ్ర అన్యాయం...

**- ఖమ్మం జిల్లాకు భద్రాద్రి మీదుగా నీళ్లు తరలింపు...**

**- భద్రాద్రి జిల్లాకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా అందించాలి..**

**- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ**

**టేకులపల్లి మార్చి 7 ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఈ జిల్లాకు చుక్కనీరు అందకుండా అడ్డుపడుతున్నారని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివా నాయక్ తీవ్రంగా స్పందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీతారామ ప్రాజెక్టు కెసిఆర్ హయంలో శంకుస్థాపన చేసిన దానిని దారి మళ్ళీచ్చి జిల్లాకు చుక్క నీరు అందనీయకుండా అడ్డుపడుతున్నారని ముగ్గురు మంత్రులు అనే విషయం స్పష్టంగా కనబడతా ఉందని ఈ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వంలో మంత్రులు అవుతా ఉన్నారు ఈ జిల్లాను సీతారామ ప్రాజెక్టు నీళ్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు



అందనేయకుండా పక్క జిల్లాకు నీళ్ల తరలిస్తున్నారు కావున ఇప్పుడైనా భద్రాద్రి జిల్లా ఆదివాసి గిరిజన పూర్తి ఏజెన్సీ జిల్లా కాబట్టి నీళ్ల అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామల చేసే విధంగా రైతుల అవసర పోసుకుంటారని వారు డిమాండ్ చేశారు గోదావరి నది జిల్లాలపై నిర్మించే దుమ్ముగూడెం ప్రాజెక్టును స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2005లో ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ పేరుతో శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టిన నేటికీ జిల్లాకు చుక్క నీరు రాకపోవడం హాస్యాస్పదం కావున ఇప్పుడైనా పాలకులు కళ్ళు తెరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ను నీళ్ల అందించి సస్యశ్యామలం చేసి ప్రతి ఎకరాకు నీరు అందించి రైతుల మనలను పొందాలని వారు డిమాండ్ చేశారు

## విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- టిపిజిఎస్ దుమ్ముగూడెం మండల కమిటీ డిమాండ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం



మండలం కే రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని టిపిజిఎస్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు సిఐటియు మండల కార్యదర్శి కొమరం చంటి డిమాండ్ చేశారు శనివారం రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు సంఘటన సంబంధించిన విషయాలను తోటి విద్యార్థులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు రేగుపల్లి 2 ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థిని మెనూ సరిగా అమలు చేయడం లేదని అడిగినందుకు ఐటిడిఏ అధికారులకు విషయం తెలిపినందుకు ఆ విషయాన్ని మనసులో పెట్టుకొని కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేధింపులకు గురి చేయడం వల్లనే ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు బాలిక కుటుంబీకులు పేర్కొన్నట్లు వారు తెలిపారు మార్చి 4వ తేదీన విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేయగా బాలిక కుటుంబీకులకు ఫోన్ చేసి విషయం చెప్పి బాలిక సంఘటన జరిగిన ముందు రోజే ఆశ్రమ పాఠశాలను విడిచి వెళ్లినట్టుగా సెలవు చీటీ రాయించుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు బాలిక చికిత్స పొందుతున్న రెండు రోజులలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక్కసారి కూడా



హాస్పిటల్ కు వెళ్ళి పరిస్థితిని తెలుసుకోలేదంటే వారి నిరక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు ఇంత జరిగినా ఈ విషయాన్ని ఐటిడిఏ ఉన్నతాధికారులకు చెప్పకపోవడం చూస్తుంటే ఆశ్రమ పాఠశాల యజమాన్యం తీవ్రమైన తప్పులకు పాల్పడుతుందని అర్థమవుతుందని అన్నారు ఇంత జరిగినా అధికారులు వచ్చి సంఘటనపై విచారించిన దాఖలాలు లేవని అధికారుల లోనే ఇంత నిరక్ష  ్యం కొనసాగితే ఇంకా విద్యార్థిని సమస్యలు ఎవరికి చెబుతారని ఎలా పరిష్కారం అవుతాయని వారు ప్రశ్నించారు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని మెనూ పాటించడం లేదని ఉదయం వండిన కూరలనే మిగిల్చి అదే కూర ను సాయంత్రం విద్యార్థులకు వడ్డిస్తున్నారని గత నెల రోజులుగా మజ్జిగ విద్యార్థులకు పెట్టలేదని రుచికరంగా వండి పెట్టవలసిన వంటలు రుసి పసి లేకుండా ఉంటున్నాయని కేవలం నీల చారు విద్యార్థులకు పెడుతున్నారని వారు ఆరోపించారు ఇలాంటి సమస్యలు అనేకం ఈ ఆశ్రమ పాఠశాలలో రాజ్యం మేలుతున్నాయని రాత్రి సమయంలో విద్యార్థులు వద్ద ఒక వాచ్మెన్ తప్ప ఎవరు ఉండడం లేదని రాత్రి సమయంలో ఏదైనా జరిగితే విద్యార్థుల పని అంతే సంగతులని వారు వాపోయారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఐటిడీఏ పీఓ కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సరియం రాజమ్మ, కొమరం శాంతమ్మ, ఉప సర్పంచ్ తిరుపతమ్మ రాము పాల్గొన్నారు

## అగ్ని బాధిత కుటుంబనికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం లోని



మహాదేవపురం గ్రామం లో ఇటీవల కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూసం పొట్టయ్యా పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది బాధిత కుటుంబాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం పరామర్శించారు అగ్ని బాధిత కుటుంబనికి వంట సామాగ్రి వస్తువులు 50 ్ణు రైస్ టార్పిన్ దుప్పట్లు 5 వేలు రూపాయలు నగదు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు ఎమ్మెల్యే చరవాణి ద్వారా తహసిల్దారు తో మాట్లాడుతు విపత్తుల ద్వారా నష్టం జరిగినప్పుడు, ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారాన్ని బాధిత కుటుంబానికి త్వరగా వచ్చేలా చూడాలని తహసీల్దార్ ని ఆదేశించారు స్థానిక పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇల్లులు పంపిణీ లబ్ధిదారుల లిస్టులో పూసం పొట్టయ్య పేరు ఉండాలని ఎమ్మెల్యే



ఆదేశించారు ఈ కార్యక్రమం లో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల నాయకులు లంక శ్రీనివాసరావు, సేవాదళ్ డివిజన్ అధ్యక్షుడు పిలక వెంకటరమణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ ) కెల్లా శేఖర్ కోడి చంటి, మోతుకూరి శ్రీకాంత్ కొండపల్లి నరేంద్ర అయ్యప్పరెడ్డి శ్రీధర్ వెంకన్న రాజు సర్పంచ్ లు పొడియం సుబ్బారావు కల్లూరి ఆదినారాయణ వర్ష లింగరాజు ఉప సర్పంచ్ ్జ ఖాదర్ పాషా ఆదివాసి నాయకులు ముర్రం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

**- మహిళ సర్పంచులకు సన్మానం**

నరసాపురం రైతు వేదిక వద్ద మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సర్పంచ్ లను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని



పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళలను సిబ్బంది ఘనంగా సన్మానించారు నరసాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను తోటి సిబ్బంది సన్మానించారు ఈ సందర్భంగా మహిళా సాధికారికత సమానత్వం గౌరవం తదితర అంశాలపై వ్యక్తులు ప్రసంగించారు.

**- పర్ణశాలలో...**

మండల పరిధిలోని పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏకైక మహిళ ఉపాధ్యాయురాలు లక్ష్మీ  ్మరామం అటెండర్ కనకదుర్గ వంట సిబ్బంది కే లక్ష్మి  ్మ ఏ లక్ష్మి  ్మ లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థుల టాలెంట్ టెస్ట్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి07:**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వైద్యురాలు డాక్టర్ బండారి సుధా రత్న ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులకు ఈ టెస్ట్ ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, ప్రిన్సిపల్ హైజాక్ థామస్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొమరం కాంతారావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ మాదాసు అఖిల్, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దడిగల శ్రీకాంత్., తోలెం జ్యోతిక, తరుణ్, ప్రేమ్, మనోజ్, చరణ్, తేజ హర్ష, లోహిత్, హరి తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలి

**- రామచంద్రపురం సర్పంచ్ బూరెడ్డి స్వాతి**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 07;**



మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందుకు సాగాలని, అగ్రగామిగా నిలవాలని రామచంద్రా పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బూరెడ్డి స్వాతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ బురెడ్డి స్వాతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వివో ఏ లు, మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో అన్ని రంగాలలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. అనంతరం వృద్ధులైన వయోజన విద్య ఉల్లాస్ ప్రోగ్రాం లో అక్షరమాల కార్యక్రమాన్ని సర్పంచ్ స్వాతి ప్రారంభించారు. 10వ తరగతి పరీక్షలు దృష్ట్యా పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి పెన్నులు, ప్యాడ్లు, స్కేలు పంపిణీ చేశారు.

## చింతిర్యాల కాలనీలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 07 :**

చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో చింతిర్యాల గూడెం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉపసర్పంచ్ వెన్నా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం నందు మరియు పిఎస్ పాఠశాల యందు పంచాయతీ సిబ్బందితో క్లీనింగ్ చేయించడం జరిగింది అలాగే అంగన్వాడి కేంద్రంలో తల్లులకు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పాలు గుడ్లు చక్కర పిండి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి వీధిని శుభ్రంగా ఉంచుకోవాలని స్కూల్స్ అంగన్వాడీలు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు మన ఇంటితో సమానంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది



గ్రామపంచాయతీలో ఏ సమస్య ఉన్న ప్రజలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సవలం నారాయణ బానోత్ స్వప్న కార్యదర్శి శాంతి అంగన్వాడీ కార్యకర్త తెల్లం మంగతాయి ప్రధానోపాధ్యాయురాలు శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అశ్వాపురం,ప్రభాతవార్త మార్చి 07:**

అశ్వాపురం మండల కేంద్రంలో కొమురం భీం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతిర్యాల సర్పంచ్ ఎనిక ఉషారాణి కొమరం భీమ్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుగుబాటు నేపథ్యంలో ఆదివాసుల మనుగడ కోసం బాల్యం నుండి అడవిలో ఉంటూ నైజాం లను ఆనాటి అడవి అధికారులను సైతం లెక్కచేయకుండా జల్ జంగిల్ జమీన్ (నీరు, అడవి, భూమి) ఆదివాసుల హక్కుగా కొమరం భీమ్ యొక్క పోరాటం, ఈనాటి ఆదివాసులకు ఆరాధ్యుడిగా గుండెల్లో ఉండిపోవడానికి మూల కారణమని అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద ఈ యొక్క టోర్నమెంటు జరగడం అనేది చాలా గర్వకారణమని, ఈ టోర్నమెంట్ ఒక పండగగా జరగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు తుడుం దెబ్బ రాష్ట్రీయ ప్రచార కార్యదర్శి తంగెళ్ళ భద్రయ్య మాట్లాడుతూ మన అశ్వాపురం మండలంలో మొట్టమొదటిసారిగా జిల్లా స్థాయికి క్రికెట్ టోన్మెంట్ నిర్వహించడం అది ఒక ఆదివాసుల టోర్నమెంట్ అవడం గర్వకారణం అని



ప్రతి ఏడాది మండల స్థాయిలో నిర్వహిస్తూ క్రమంగా ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన పాయం సత్యనారాయణ అలియాస్ సత్తిపండు కు అశ్వాపురం ఆదివాసీల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. క్రికెట్ టోర్నమెంట్ కి విచ్చేసిన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ క్రీడలు యువతకి మానసికంగా శారీరకంగా దృఢత్వంగా ఉండడానికి చక్కటి అవకాశం అని ఈ యొక్క క్రికెట్ టోర్నీని మున్ముందు ఇంకా ఎంతో గొప్ప స్థాయికి చేర్చే దిశగా మా ఆదివాసుల ప్రయత్నం కొనసాగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ ఎంపీటీసీ ఏనిక రవి అశ్వాపురం ఆదివాసి జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను, వికలాంగుల అశ్వాపురం మండల కన్వీనర్ చింత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి విద్య ఎంతో కీలకం...

**- సమాజ అభివృద్ధికి మహిళలు ఆదర్శంగా నిలవాలి**

**- ఐడిఓసిలో ఘనంగా మహిళా దినోత్సవం...**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... మహిళల అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని అన్నారు. విద్యావంతురాలైన మహిళ అన్ని రంగాల్లో తన ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగగలదని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిలో చాలా సంక్షేమ కార్యక్రమాలు మహిళల పేరుమీదే మంజూరు చేయబడుతున్నాయని తెలిపారు. ప్రతి రంగంలో మహిళలు ముందుకు వచ్చి తమ సామర్థ్యాలను నిరూపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్ మాట్లాడుతూ... మహిళల పట్ల లింగ వివక్ష తొలగింపు కుటుంబ వ్యవస్థ నుండే ప్రారంభం కావాలని అన్నారు. తల్లిదండ్రుల ఆలోచనా విధానం మారినప్పుడే సమాజంలో సమానత్వం



సాధ్యమవుతుందని తెలిపారు . పనిచేసే మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా ఉండేలా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ... మహిళల సాధికారతకు విద్య, అవగాహన మరియు ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. "బేటీ బచావో - బేటీ పడావో" కార్యక్రమం ద్వారా బాలికల విద్య, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబంలో బాలికలకు సమాన అవకాశాలు కల్పించి వారి ప్రతిభను వెలికితీయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. అలాగే ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మహిళా కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, వివిధ శాఖల మహిళా అధికారులు, కార్పొరేటర్లు, మహిళా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవం...

**కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర గ్రంథాలయం



భద్రాద్రి కొత్తగూడెం నందు మహిళా దినోత్సవ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గ్రంథాలయ కార్యదర్శి కే .కరణ కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి పాల్గొని మాట్లాడుతూ... మహిళలు నేడు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని ఇంకా మహిళలు అన్ని విధాల అన్ని రంగాలలోఉన్నత స్థానంలో ఉండాలని అప్పుడే సమాజాభివృద్ధి కుటుంబా అభివృద్ధి జరుగుతుందని వివరించారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ కార్యదర్శి కే కరణకుమారి ఆఫీస్ ఇన్చార్జి ఎం నవీన్ కుమార్ గ్రంథా పాలకురాలు జీ.మణిమృదుల గ్రంథ పాలకులు వాణి రుక్మిణి గీత విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సింగరేణిలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత...

**- రోజు వారి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా చేయాలి...**

**- ఏరియాల జీఎంలకు సిఎండి ఆదేశం**

**కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:**



నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శనివారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరక్టర్లతో, కార్పొరేట్ జనరల్ మేనేజర్ల, తోఅన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ సంస్థకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష ్యంగా పనిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, కార్పోరేట్ జిఎంలు, అన్ని ఏరియాల జిఎంలు, అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి...

**- సహాయ ఉపకరణములు, వివాహ ప్రోత్సాహక బహుమతులు అందజేత...**

**- ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం సబ్సిడీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**

**కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:**

దివ్యాంగులకు సహాయ ఉపకరణములు పంపిణీ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. జిల్లాలోని దివ్యాంగులు సహాయ ఉపకరణాలు కోసం టీజీఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని జిల్లా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసిన వారికి తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ ద్వారా అందచేసిన సహాయ ఉపకరణాలు కొత్తగూడెం నియోజకవర్గ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... దివ్యాంగులకు వారి దిన వారి చర్యలలో సహాయ ఉపకారణములు ఎంతో ఉపయోగపడతాయని, లబ్ది దారులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. రెట్రో ఫిట్టెడ్ మోటర్ వెహికల్స్ (స్కూటీ) అర్హులైన లబ్ది దారులకు సి.ఎస్.ఆర్. ద్వారా సహాయ ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటామని, జాబితా తయారు చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ట్రాన్స్ జెండర్ పర్సన్స్ సమాజంలో వివక్షకు గురికాకుండా సొంతంగా ఉపాధి పొందేలా ప్రభుత్వం ఋణాలు మంజూరు చేస్తుందని ఐదుగురికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి వారి సొంత కాళ్ల మీద నిలబడాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రెట్రో ఫిట్టర్ మోటార్స్ వెహికల్స్ 25, బ్యాటరీ ట్రై సైకిళ్లు7, బ్యాటరీ వీల్ చైర్ 7, దివ్యాంగుల ఎకనమిక్ రీహాబిలిటేషన్ సబ్సిడీ 8 మందికి, వివాహ ప్రోత్సాహక బహుమతి 8 మందికి, ట్రాన్స్ జెండర్స్ ఆర్థిక పునరావస పథకం సబ్సిడీ 5 మొత్తం 60 మంది లబ్ధిదారులకు అందచేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో డి. వేణుగోపాల్ అడిషనల్ కలెక్టర్ , మూడ్ గణేష్ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, ఎన్. శ్యామల కార్పొరేటర్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండపునేని సతీష్, సిబ్బంది వరప్రసాద్, నాగేశ్వరరావు, నరేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## త్రివేణి స్కూల్‌లో ఘనంగా ఫేయిర్వెల్

లక్ష్మీ ‌ ‌ ‌ ‌ మ్రదేవిపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:




స్థానిక లక్ష్మీ మ్రదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో వార్షికోత్స వం, పదవతరగతి విద్యార్థుల విడ్కోలు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ హెచ్ఓడి డాక్టర్ రాజకుమార్ పాల్గొని మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను కళాదృష్టికి వెలికి తీస్తాయని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శను చూసి తన బాల్యాన్ని గుర్తు తెచ్చుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో



రాణించాలని ఆకాంక్షి ంచారు. అలాగే ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అమూల్యమైన జ్ఞానాన్ని, అపారమైన అనుభవాన్ని ఇస్తుందని తెలిపారు. అనంతరం కృష్ణవేణి కళాశాల కరస్పాండెంట్ మాచవరపు కోటేశ్వరరావు, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ... బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం గురించి వివరిస్తూ జీవితంలో తల్లి, తండ్రుల కష్టాన్ని గుర్తించి వారికి ఎంతో విలువలు ఇవ్వాల్సి ందిగా తెలిపారు. తదనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దైవ ప్రత్యక్షత రాకడ మహిమ సభల పోస్టర్లను ఆవిష్కరించిన కూనంనేని

– ఆధ్యాత్మిక సభలు జయప్రదం కావాలి : ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త:** పట్టణంలోని రైటర్ బస్తీ గొల్లగూడెంలోని చర్చి ఆధ్వర్యంలో ఈ బుధవారం నిర్వహించనున్న ఖిదైవ ప్రత్యక్షత రాకడ మహిమ సభలఖి ప్రచార వాల్ పోస్టర్లను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక సభలు సమాజంలో శాంతిని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని, భక్తులందరూ పాల్గొని ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. చర్చి పాస్టర్ రెవ. పి. ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభలకు అవసరమైన ఏర్పాట్లు



ముమ్మరంగా సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల లక్ష్మణ్, సిపిఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, బొంకూరు పరమేష్, అజీజ్, పొలమూరి శ్రీనివాస్, యాంద్ర మహేష్, బొమ్మెర శ్రీనివాస్, రాజు, విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక : ఎమ్మెల్యే

**- జామా మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు**

కొత్తగూడెం, మార్చి 7 ప్రభాతవార్త:





పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సోదరభావానికి, మత సామరస్యానికి నిలుస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామా మసీదులో శనివారం జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తున్నాయని, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి, సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండడమే మన దేశ గొప్పతనమని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో మత సామరస్యాన్ని కాపాడడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రముఖులు, మత పెద్దలు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, పట్టణ నాయకులు నయీమ్ ఖురేషి, అబీద్ హుస్సేన్, అస్మత్, తాజుద్దీన్, యాకుబ్ సహాబ్, షిరాజ్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, దర్గయ్య, పి సత్యనారాయణ చారి, మన్నాన్, ఫహీమ్, అజీజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి టికెట్ల కొనుగోలును ప్రారంభించిన దేవస్థానం ఈవో

– స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరిపల్లి నందా

– భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

***భద్రాచలం, కల్చురల్ ప్రభాతవార్త:*** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శనివారం నుంచి శ్రీరామనవమి కల్యాణం, పట్టాభిషేకంకు సంబంధించి ఆన్‌లైన్ టికెట్ల కొనుగోలును భద్రాచలం దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ప్రారంభించారు. వెబ్‌సైట్‌లో అధికారికంగా టికెట్లను నేటి నుంచి అందుబాటులో ఉండనున్నాయి. కావున భక్తులు వెబ్‌సైటు ద్వారా సెక్టారు టికెట్లను కొనుగోలు చేయాలని కోరారు. అలాగే శనివారం సందర్భంగా రామాలయంలో స్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరిపెల్లి నంద దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమెకు దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం అందజేయడంతో పాటు తీర్థ ప్రసాదాలను దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు అందజేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

**- ఎంపీ వద్దిరాజు**

గాంధీచౌక్, ఖమ్మం ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మహిళలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగాలలో తమ ప్రతిభాపాటవాలు చాటి చెబుతున్నారన్నారు. పురుషులతో సమానంగా వాలెంటినా తెరేష్కోవా, కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ తదితర వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లి తాము "అబల"ం కాదు "సబల"ం అని నిరూపించారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. అదేవిధంగా బచేంద్రీపాల్, అరుణిమా సిన్హా, సంతోషి యాదవ్, ప్రేమలతా అగర్వాల్ తదితర మహిళలు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారని, కొందరు సైన్యంలో కూడా చేరి దేశానికి సేవలందిస్తున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు "తెలంగాణ తల్లి" విగ్రహాలను ప్రతిష్ఠింపజేసి ఉద్యమానికి మరింత ఊపు తెచ్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. మహిళల భద్రత, సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదేళ్ల పాలనలో సముచిత ప్రాధాన్యత ఇచ్చారని ఎంపీ రవిచంద్ర అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడానికి మహానేత కేసీఆర్ విశేష కృషి చేశారన్నారు. సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ లకు మంత్రి పదవులిచ్చి, పద్మా దేవేందర్ రెడ్డిని డిప్యూటీ స్పీకర్ ను చేసి, కల్వకుంట్ల కవిత, మాలోతు కవితలను లోకసభకు పంపి, కోట్ల అరుణకుమారి, సుమిత్రా ఆనంద్ తనోబాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా నియమించి కేసీఆర్ గౌరవించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. మహిళలు విద్యావంతులు కావడం ద్వారా కుటుంబాలు, సమాజం తద్వారా దేశం బాగుపడుతుందన్న సద్భావనతో ప్రత్యేకంగా పెద్ద సంఖ్యలో గురుకులాలు నెలకొల్పడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. బాల్య వివాహాలను నివారించేందుకు గాను కళ్యాణలక్ష్మి, షాధీ ముబారక్ పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టి లక్షా 116 రూపాయల చొప్పున ఉచితంగా అందజేశారని ఆయన పేర్కొన్నారు. షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళల భద్రతకు భరోసానిచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, వితంతువులు, జోగినీలకు 2,016 రూపాయల చొప్పున పింఛన్లు అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా మహిళా లోకానికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపుతూ, అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మరింత గొప్పగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు.

## ఆధ్యాత్మిక వైభవంగా కొనసాగుతున్న ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- కోలాహలంగా సాగిన గ్రామదేవతల ఊరేగింపు**

**- నేడు విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం.....**

భద్రాచలం, కల్చురల్ ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని 14 వ వార్డు పరిధిలో గల అశోక్ నగర్ కొత్త కాలనీలో కొనసాగుతున్న ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్స వం ఆధ్యాత్మిక వైభవంగా కొనసాగుతుంది. శుక్రవారం నుండి అట్టహాసంగా ప్రారంభమైన యజ్ఞాలు, హోమాలు రిత్వికుల సమక్షంలో కొనసాగగా పలువురు దంపతులు హోమ యజ్ఞలలో పాలుపంచుకుంటున్నారు. గణపతి పూజ విశ్వ కేసు మృత్యుంజయ హోమం ప్రతిష్టా హోమా అనంతరం ధ్వజస్తంభంతోపాటు విగ్రహా రూపాలకు జలాభిషేకం పుష్ప అభిషేకం పాలాభిషేక కార్యక్రమాలను భక్తుల సమక్షంలో అర్చకులు నిర్వహించారు. కాలేజీకి చెందిన మహిళలతో పాటు ఇతర ప్రాంతాలలోకి తరలి వెళ్లిన బంధువులు స్నేహితులు సైతం భారీగా తరలివచ్చి తీర్థ బిందెలతో ధ్వజస్తంభ విగ్రహా రూపాలకు జలాభిషేకాన్ని నిర్వహించారు. గణపతి ఆంజనేయ పోతురాజు సరస్వతి దుర్గ మాతల విగ్రహాల ఊరేగింపు కోలాహలంగా సాగింది. అర్చకులు పండితులు వేదమంత్రాలను ఉచ్చరిస్తుండగా మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో కాలనీలోని పలు వీధులలో విగ్రహ ఊరేగింపు కార్యక్రమానికి నిర్వహించారు. ఊరేగింపులో పలువురు మహిళలకు దేవర్లు పూనకాలతో కోలాహలంగా సాగింది. నేడు ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట తో పాటు జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట దుర్గాదేవి గణపతి పోతురాజు సరస్వతి దేవి విగ్రహాల ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.